## కరెంట్ షాక్‌తో వ్యక్తి మృతి

**మేడ్చల్, సెప్టెంబర్ 4. ప్రభాతవార్త :** గణేష్ నిమజ్జన కార్యక్రమంలో ఉట్టి కొడుతుండగా ప్రమాదవశాత్తు కరంట్ షాక్ తగిలి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మేడ్చల్ పోలీస్‌స్టేసన్ పరిధిలో చోటు చేసుకుంది. వివరాల ప్రకారం మేడ్చల్ పట్టణంలోని కిందిబందిలో గల పోచమ్మ గుడి వద్ద ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద బుధవారం రాత్రి వినాయక నిమజ్జన కార్యక్రమంలో భాగంగా ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని చేపట్టారు. ఉట్టిని కట్టేందుకు రెండు స్థంబాల మద్య ఇనుప తీగను కట్టారు. ఈ క్రమంలో ఉట్టి కొడుతుండగా ఒక వైపు స్థంబం నుండి తీగ తెగిపోయి మరో పక్కన ఉన్న వీధి లైటు ఏర్పాటు చేసే స్థంబానికి తగిలి ఉంది. ఈ క్రమంలో ఆ తీగను మేడ్చల్‌లోని ఎస్‌బీఐ బ్యాంకులో పని చేసే నరేష్ (30) పట్టుకున్నాడు. అతనికి చెప్పులు లేకపోవడంతో పాటు కింద భూమి నీటితో పచ్చిగా ఉండటంతో తీగలో కరంట్ పాసై అతనికి షాక్ తగిలి అక్కడే పడిపోయాడు. వెంటనే స్థానికులు అతనికి సీపీఆర్ చేసి స్థానికంగా ఉన్న ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ మేరకు మేడ్చల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

# యూరియా కొరత తీరేదెట్లా..

**-యూరియా కోసం అన్నదాతల పడిగాపులు**
**-కృత్రిమ కొరత సృష్టిస్తున్న వ్యాపారులు**
**-చర్యలు తీసుకోవడంలో అధికారులు విఫలం**



ధారూరులో యూరియా కోసం ఎగబడ్డ రైతులు

**వికారాబాద్, సెప్టెంబర్4, ప్రభాతవార్త :**
సేంద్రియ సాగుకు రైతులు దూరం కావడంతో పలు ఫెస్టిసైడ్ కంపెనీలకు చెందిన యజమానులు అదను చూసి రైతన్నల నడ్డి విరిస్తున్నారు. దానికి తోడు పశువులు, గేదెలు, మేకల పెంపకం తగ్గడంతో సేంద్రియ ఎరువులు సమృద్ధిగా లభించకపోవడంతో అన్నదాతలు పలు కంపెనీలు ఉత్పత్తి చేస్తున్న రసాయన ఎరువులపై ఆదారపడుతున్నారు. దీంతో కంపెనీల యాజమాన్యాలు రైతుల అవసరాలను అవకాశంగా చేసుకుని కృత్రిమ రసాయన ఎరువుల కొరతను సృష్టిస్తూ అన్నదాతను ఆగం చేస్తున్నారు. ప్రస్తుతం వానాకాలం పంటలకు అవసరమయ్యే యూరియా కొరత జిల్లా వ్యాప్తంగా నెలకొంది. యూరియా కోసం రైతన్న ఉదయం వెళ్ళి రాత్రి వరకు వేచి ఉన్న యూరియా బస్తాలు లభించడం లేదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ మద్య వానలు విపరీతంగా కురవడంతో పంట పొలాలు వరద నీటితో ఒందురు పట్టాయి. దీంతో పంటలు ఏపుగా పెరగాలంటే యూరియా తప్పనిసరిగా వేయాల్సి ఉంటుంది. ఇది అవకాశంగా భావించి కొందరు ఫెస్టిసైడ్ వ్యాపారులు కృత్రిమ కొరత సృష్టించి రైతులకు అధిక ధరలకు యూరియా విక్రయిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**-సరిపడా యూరియా సరఫరా చేయని అధికారులు..**

జిల్లాలో వానాకాలం సీజన్ కు 35,344 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉండగా, ఇప్పటి వరకు సగం వరకు కూడా యూరియా సరఫరా చేయలేదని పలువురు రైతులు పేర్కొంటున్నారు. రబీ సీజన్‌కు సంబంధించి నార్లు పోసి నాటు వేయడానికి సిద్ధంగా ఉన్న తరుణంలో యూరియా లభ్యంకాక అన్నదాత ఆందోళన చెందుతున్నారు. వరి, పత్తి, మొక్కజొన్న, తదితర పంటలకు యూరియా తప్పనిసరిగా వేయాల్సి ఉంటుంది. ప్రస్తుతం యూరియా కొరత ఉండటంతో పంటలు నష్టపోయే ప్రమాదం ఉందని రైతులు వాపోతున్నారు. కొందరు వ్యాపారులు కృత్రిమ కొరతను సృష్టించి అన్నదాతలకు అధిక ధరలకు యూరియాను విక్రయిస్తున్నారని రైతులు పేర్కొంటున్నారు. 45 కేజీల యూరియా బస్తా సబ్సిడీపై రూ.266కు విక్రయించాల్సి ఉండగా, రూ.300 నుంచి రూ.350 వరకు విక్రయిస్తున్నారని రైతులు వాపోతున్నారు. అధిక ధరలపై రైతులు నిలదీస్తే ఎరువులు లేవని చెబుతున్నారని, దీంతో చేసేదేమి లేక వారు చెప్పిన ధరకు యూరియా కొనుగోలు చేస్తున్నామని రైతులు నిట్టూరుస్తున్నారు. యూరియా బస్తాలు కొనుగోలు చేస్తే రశీదు కూడా ఇవ్వడం లేదని, రశీదు అడిగితే యూరియా లేదు అంటున్నారని రైతులు వాపోతున్నారు. జిల్లాలోని ఆగ్రోస్, మన గ్రోమోర్, పీఏసీఎస్ గోదాముల వద్ద సబ్సిడీపై యూరియాను రైతులకు విక్రయించడం జరుగుతుంది. వీటిలో పొద్దంతా నిలబడిన కనీసం రెండు బస్తాల యూరియా కూడా లభించడం లేదని, ప్రైవేటు వ్యాపారుల వద్ద అధిక ధర చెల్లిస్తే పది నిమిషాల్లో యూరియా లభిస్తుందని రైతులు పేర్కొంటున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేటు వ్యక్తుల వద్ద యూరియా బస్తాలు ఏ విధంగా వెళ్తున్నాయని పలువురు రైతులు అధికారుల తీరును తప్పు పడుతున్నారు. ఈ తంతు అంతా అధికారుల కను సన్నల్లో కొనసాగుతుందని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు.

**-నానో యూరియా పై అవగాహన కరువు...**

ఘన పదార్థంగా ఉండే యూరియాతో సమానంగా ద్రవ రూపంలో ఉండే నానో యూరియా సైతం పంట ఎదుగుదలలో బాగా తోడ్పడుతుంది. ఈ విషయం రైతులకు అర్థమయ్యే రీతిలో అవగాహన కల్పించడంలో సంబంధిత శాఖ అధికారులు పూర్తిగా విఫలమయ్యారు. క్షేత్రస్థాయిలో వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు పర్యటించి ఈ విషయాన్ని రైతులకు అవగాహన కల్పించాల్సి ఉంటుంది. కానీ వారు ఇలా వచ్చి..అలా వెళ్ళి పోతారు. కార్యాలయాలకే పరిమితం కావడంతో రైతులకు పంట సాగుపై అవగాహన కల్పించిన దాఖలాలు కనిపించడం లేదని పలువురు పేర్కొంటున్నారు. ప్రస్తుతం ఘన పదార్థంగా ఉండే యూరియా కొరత ఉన్నందున, ద్రవ రూపంలో ఉండే నానో యూరియా రైతులు పిచికారి చేసినట్లయితే పంట ఎదుగుదలలో మంచి ఫలితాలు వచ్చే అవకాశం ఉంటుంది. దానికి తోడు యూరియా కోసం రైతులు రోజుల తరబడి పడిగాపులు కాయాల్సిన పరిస్థితి ఉండదు. జిల్లాలో నానో యూరియా నిల్వలు 5431 లీటర్లు అందుబాటులో ఉన్నాయని, ఎకరాకు అర లీటర్ చొప్పున మిశ్రమం చేసి పంట పొలానికి పిచికారి చేయాలని కలెక్టర్ అధికారికంగా ప్రకటన విడుదల చేశారు. నానో యూరియా మొక్కలకు నత్రజని పోషకాలను నేరుగా అందిస్తుందని, పంట మొక్కల ఆరోగ్యకరమైన పెరుగుదల, అభివృద్ధిని ప్రోత్సహిస్తుందని, అధిక పంట దిగుబడి సాదించవచ్చని కలెక్టర్ ప్రకనటలో తెలిపారు. నానో యూరియా వాడకంపై సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించిన ఫలితం లేకపోయింది. వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించకపోవడంతో యూరియా సమస్య తలెత్తిందని పలువురు పేర్కొంటున్నారు. ఇప్పటికైన సంబంధిత అధికారులు స్పందించి యూరియా కొరతను అరికట్టే దిశగా చర్యలు తీసుకోవాలని పలువురు రైతులు కోరుతున్నారు.

## నందిగామ పాఠశాలకు మహర్దశ

**-రూ.2 కోట్ల.30 లక్షలు మంజూరు**
**-నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వం లక్ష్యం**
**-ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టం**



నూతన బిల్డింగ్ నిర్మాణ సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.

**నందిగామ సెప్టెంబర్ 4, ప్రభాతవార్త**
మారుతున్న సమాజంలోప్రభుత్వ పాఠశాలను కార్పొరేట్ స్థాయిలో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్యను అందించడమే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ కృత నిశ్చయంతో ఉందని షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. గురువారం నందిగామ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధి, నూతన బిల్డింగ్ నిర్మాణ,మౌలిక సదుపాయాల కల్పనపై పూర్వ విద్యార్థుల,గ్రామస్తుల, ఆయా పార్టీల నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించి అభిప్రాయాలను సేకరించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బిల్డింగ్ నిర్మాణం చేసే యజ్ఞంలో అందరు పాలు పంచుకోవాలని కోరారు. తాను చదువుకున్న పాఠశాల ఋణం తీర్చుకోవడం కోసం నూతన బిల్డింగ్ నిర్మాణ కోసం ప్రభుత్వం ద్వార రూ.2 కోట్లు 30 లక్షలు మంజూరు చేయించిన ఎమ్మెల్యేను పూర్వవిద్యార్థులు సన్మానించారు. ఈ కార్యక్రమంలోఎంఈవో శ్రీనివాస్, స్కూల్ హెడ్మాస్టర్ సుధాకర్, గ్రంథాలయ చైర్మన్ మదన్మోహన్ రెడ్డి,మాజీ ఎంపీపీ ఎం శివ శంకర్ గౌడ్, నాయకులు వంకాయల రామన్న, జిల్లెల్ల బాల్ రెడ్డి,కొమ్ము కృష్ణ, చంద్రపాల్ రెడ్డి,దేపల్లె కుమార్, జిల్లెల్ల దామోదర్ రెడ్డి,దార లింగం, జంగ నరసింహులు, యువసత్త లక్ష్మణ్ కుమార్ ,చంద్ర శేఖర్ గౌడ్,కావలి కృష్ణ,శ్రీకాంత్ గౌడ్, బి కృష్ణ, సి.నర్సింలు, బి కృష్ణ రెడ్డి, జ్ఞానేశ్వర్, ఏ. అంజయ్య, బి జంగయ్య గౌడ్,అడ్వకేట్ అంజు,అన్వర్,గడ్డం జంగయ్య, బి. నర్సింలు, పిట్టల రాములు, బాలరాజ్, కేశమోని ఆంజనేయులు,తడకల జంగయ్య, పూర్వ విద్యార్థులు,గ్రామస్తులు,మహిళ సంఘం సభ్యులు శోభ, చంద్రకళ,తదితరులు ఉన్నారు.

## బిఆర్ఎస్‌లో చేరిన నాయకులు



మాజీ మంత్రి సమక్షంలో పార్టీలో చేరిన నాయకులు

**నవాబుపేట సెప్టెంబర్ 04,ప్రభాతవార్త :** మండల పరిధిలోని మూలమాడ గ్రామానికి చెందిన పలువురు నాయకులు మాజీ మంత్రి సబితాఇంద్రారెడ్డి, మాజీ చైర్మన్ జి నాగేందర్‌గౌడ్ ఆధ్వర్యంలో గురువారం బిఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సబితాఇంద్రారెడ్డి మాట్లాడుతూ రానుననది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని అన్నారు. ప్రతి కార్యక్రర్త స్థానిక ఎన్నికల్లో శ్రమించి పనిచేయాలని అన్నారు. కాగ్రెస్ ప్రభుత్వం పరిపాలన చేతకాక బిఆర్ఎస్‌పై విరుచుకుపడుతోందని చెప్పారు. స్థానిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో అధికార పార్టీని కాదని బిఆర్ఎస్‌లో చేరటాన్ని బట్టి ప్రభుత్వం ఏమేరకు విఫలమైయుందో బోధపడుతోందని ఆమె అన్నారు. పార్టీలో చేరినవారిలో మాజీ సర్పంచ్ సుభాన్‌రెడ్డి, బంటారం శ్రీనివాస్‌రెడ్డి, కమలాకర్‌రెడ్డి, సత్తయ్య, స్వామి, పాపిరెడ్డి, అనంతయ్య, ఎం శ్రీనివాస్, అమృత్‌రెడ్డి, సుధాకర్, శేఖర్, ఎం సుధాకర్‌లు ఉన్నారు, ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు దయాకర్‌రెడ్డి, కార్మికవిభాగం జిల్లా నాయకుడు విజయ్‌కుమార్, వర్కింగ్ ప్రసిడెంట్ శాంతకుమార్, పురుశోత్తం, ప్రధాన కార్యదర్శి మహేశ్వర్‌రెడ్డి, మండల ఉపాధ్యాక్షుడు అఫ్సర్‌ఖాన్, ప్రచార కార్యదర్శి నరేందర్‌రెడ్డి, ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు రాజు, మైనారీటి సెల్ అధ్యక్షుడు ఫిర్దోస్‌ఖాన్, రైతు పంఘం అధ్యక్షుడు జగన్‌రెడ్డి, ముకుందారెడ్డి పాల్గోన్నారు.

## యూరియా కలిపిన నీళ్లు తాగి రెండు కాడి ఎడ్లకు అస్వస్థత


**చికిత్స నిర్వహించగా ఒక ఎద్దు కోలుకోగా, మరొక ఎద్దు మృతి**



కాడి ఎడ్లకు వైద్యం నిర్వహిస్తున్న పశువైద్యులు.

**షాబాద్, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త:** 25 కిలోల యూరియా కలిపిన నీళ్ల తాగి రెండు కాడి ఎడ్లు అస్వస్థతకు గురికాగా, చికిత్స నిర్వహించగా ఒకటి కోలుకోగా మరొకటి మృతి చెందిన సంఘటన షాబాద్ పశువుల ఆసుపత్రిలో గురువారం చోటుచేసుకుంది. స్థానిక పశువుల ఆసుపత్రి వైద్యురాలు స్రవంతి తెలిపిన వివరాల మేరకు.. షాబాద్ గ్రామానికి చెందిన దొంద్ర కృష్ణ తన పొలం వద్ద పంటపై పిచికారి కోసం 25 కేజీల యూరియాను నీళ్లలో కలిపి పెట్టుకున్నాడు. పక్కనే ఉన్న అతని కాడి ఎడ్లు అనుకోకుండా యూరియా కలిపిన నీళ్ల తాగాయి. నీళ్ల తాగిన తర్వాత ఎడ్లు అస్వస్థకు గురికాగా వెంటనే రైతు షాబాద్ పశువుల ఆసుపత్రికి తీసుకువచ్చాడు. అస్వస్థకు గురి అయిన ఎడ్లకు చికిత్స నిర్వహించారు. ఒక ఎద్దు కోలుకొని, మరొక ఎద్దు మృతి చెందింది. తన కళ్ళ ముందే కాడి ఎద్దు మృతి చెందడంతో రైతు బాధ వర్ణనాతీతంగా మారింది. పశువుల పరిసరాల్లో రసాయనాలు కలిపిన వస్తువులు, పానీయాలు ఉంచకూడదని పశు వైద్యురాలు స్రవంతి అన్నారు. చిన్న నిరక్ష్యం పెద్ద ప్రమాదం జరుగుతుందన్నారు. రైతులు క్రిమిసంహారక మందులు, ఇతర ప్రమాదకరమైన వస్తువులను పశువుల పరిసరాల్లో ఉంచకూడదని తెలిపారు. క్రిమిసంహారక మందులు వాడేటప్పుడు రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## రైస్‌మిల్లులపై విజిలెన్స్ దాడులు



రైస్‌మిల్లులో దాడులు నిర్వహిస్తున్న విజిలెన్స్ అధికారులు

**కొడంగల్,సెప్టెంబర్ 4ప్రభాతవార్త**
కొడంగల్,దుద్యాల మండల పరిధిలోని పలు రైస్‌మిల్లులపై విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహించారు. గురువారం విజిలెన్స్ అడిషనల్ ఎస్పీ సూర్యనారాయణ అద్వర్యంలో డీసీఎస్ఓ వెంకటేశ్వర్లు,ఇనిస్పెక్టర్ లక్ష్మయ్యలతో పాటు సివిల్ సప్లై డీఎం మెహన్‌క్రిష్ణ,గణపతిరావు తదితర అధికారుల బృందం రైస్‌మిల్లులపై దాడులు నిర్వహించారు.కొడంగల్ పట్టణంలోని శ్రీవెంకటేశ్వర రైస్‌ట్రేడర్స్,దుద్యాల పరిధిలోని గురురాఘవేంద్ర రైస్‌మిల్లు,శ్రీలక్ష్మీనరసింహస్వామి రైస్‌మిల్లులపై దాడులు నిర్వహించారు. 2024=25 ఖరీఫ్‌కు గాను సీఎంఆర్ బియ్యాన్ని ప్రభుత్వానికి అందించకపోవడంతో విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహించారు.ఈ సందర్బంగా విజిలెన్స్ అడిషనల్ ఎస్పీ సూర్యనారాయణ మాట్లాడుతూ ఇప్పటివరకు శ్రీ వేంకటేశ్వర రైస్ ట్రేడర్స్ 23శాతం మాత్రమే సీఎంఆర్ రైస్‌ను ప్రభుత్వానికి సరఫరా చేయడం జరిగిందని,అలాగే శ్రీగురురాఘవేంద్ర రైస్‌మిల్లు 36శాతం,శ్రీలక్ష్మీనరసింహస్వామి రైస్‌మిల్లు 30శాతం మాత్రమే సీఎంఆర్ బియ్యాన్ని అందించడం జరిగిందన్నారు. ఈనెల 12లోపు ప్రభుత్వానికి సీఎంఆర్ మెత్తాన్ని బియ్యాన్ని అందించాలని లేని పక్షంలో ఆయా రైస్‌మిల్లులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## పాఠశాల సమస్యలను పరిష్కరిస్తా



కీసర ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన కమిషనర్ వెంకట్‌రెడ్డి

**కీసర,సెప్టెంబరు4,ప్రభాతవార్తః**
దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని కీసర ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తానని మున్సిపల్ కమీషనర్ వెంకట్‌రెడ్డి తెలిపారు.గురువారం ప్రభుత్వ పాఠశాలను సందర్శించి ప్రధానోపాద్యాయులు వంగేటి రాంరెడ్డిని ఏమైమి సమస్యలు ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు.పాఠశాల కాంపౌండ్ వాల్ కూలడానికి సిద్దంగా ఉండటం చూసి వెంటనే మరమ్మత్తులు చేపిస్తామని అన్నారు.విద్యార్థులకు సరిగ్గా మూత్రశాలలు లేవని,తరగతి గదులకు ఉన్న కిటికీలు విరిగి పోయాయని కమీషనర్‌కి తెలియజేశారు.మన ఊరు మన బడి కార్యక్రమంలో నిర్మించిన డైనింగ్ హల్‌ని కాంట్రాక్టర్‌కి నిధులు మంజూరు చేయకపోవడంతో హల్‌కి తాళం వెసుకుని వేళ్లాడని ప్రధానోపాధ్యాయులు కమీషనర్‌కి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి గంగన్న,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


## లడ్డు వేలం రూ.9లక్షల 9099



లడ్డును వేలంలో దక్కించుకున్న గోవర్ధన్ రెడ్డి

**శంకర్ పల్లి, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త:**
శంకర్‌పల్లి మండలం, పొద్దుటూరు గ్రామంలో బాలాజీ యూత్ (గడిల) వినాయకుడు నిమర్జన ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన స్వామివారి లడ్డును వేలంలో రూ.9లక్షల 9099లకు బిఆర్ఎస్ పార్టీ శంకర్ పల్లి మండల అధ్యక్షులు గండిచర్ల గోవర్ధన్ రెడ్డి దక్కించుకున్నారు. ఈ సందర్భంగా వినాయక మండప నిర్వాహకులు ఆయనకు లడ్డును అందజేసి శాలువాలు పూలమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,ప్రజలు, మాజీ సర్పంచ్, బాలాజీ యూత్ సభ్యులు, భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

## తీజ్ ఉత్సవాలలో మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి



**మంచాల సెప్టెంబర్ 4 ప్రభాతవార్త**
మంచాల మండలం చెన్నారెడ్డిగుడ గ్రామంలో ఘనంగా జరిగిన తీజ్ ఉత్సవాలలో బీఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ సేవాలాల్ మహారాజ్ కి ప్రత్యేక పూజలు నిర్వహించి, గిరిజన సోదరులందరికీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో పార్టీ నేతలు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## పనిచేసే కార్యకర్తలకు స్థానిక ఎన్నికల్లో ప్రాధాన్యం

**-ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**



ఆమనగల్లులో కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**ఆమనగల్లు,జూలై19, ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కొరకు కాంగ్రేస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమాభివృద్ధి పథకాలను ప్రజలకు చేరవేయవలసిన బాధ్యత ప్రతికార్యకర్త భుజస్కంధాలపై ఉందని కల్వకుర్తి శాసనసభ్యుడు కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమాభివృద్ధి పథకాలే రానున్న రోజుల్లో పార్టీ గెలుపుకు దోహదం చేస్తాయన్నారు. పార్టీ బలోపేతం కొరకు నిరంతరం కష్టపడే కార్యకర్తకు అందుకు తగిన గుర్తింపు లభిస్తుందని ఆయన తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఆమనగల్లు పట్టణంలోని శ్రీలక్ష్మీగార్డెన్స్‌లో బుధవారం ఆమనగల్లు మండల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఆమనగల్లు మున్సిపాలిటి, వివిధ గ్రామాల ముఖ్య శ్రేణులు సమావేశానికి హాజరైనారు. టిపిసిసి మాజీ సభ్యుడు ఆయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్, బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షుడు యాట నర్సింహ్మముదిరాజ్, మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసి శ్రీపాతి శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ కమిటి మాజీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు, మాజీ మండల అధ్యక్షుడు మండ్లి రాములు, మాజీ ఎంపిటిసి నిట్టనారాయణ హాజరైనారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి మాట్లాడుతూ కల్వకుర్తి ప్రాంత అభివృద్ధి కొరకు నిరంతరం శ్రమిస్తున్నట్లు చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలతోపాటు సుధీర్ఘ సమస్యలతో సతమతమవుతున్న వాటికి పరిష్కారం చూపుతున్నట్లు ఆయన తెలిపారు. త్వరలోనే స్థానిక సంస్థలను నిర్వహించేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తుందని, ఎన్నికల్లో విజయం సాధించే విధంగా నాయకులు, కార్యకర్తలు ప్రణాళికబద్ధంగా ముందుకు సాగాలని సూచించారు. పనిచేసే కార్యకర్తలకు ఎన్నికల్లో అధిక ప్రాధాన్యతనిస్తామని చెప్పారు. పేద, మధ్య తరగతి ప్రజల అభివృద్ధి కొరకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషిని, అమలు చేస్తున్న పథకాలను గడప గడపకు చేరవేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణులు పనిచేస్తే విజయం సులువుగా దరి చేరుస్తుందన్నారు. మంచి పనులతో నాయకులు, కార్యకర్తలు ప్రజలతో మమేకమైతేనే వారి ఆదరణ పొందవచ్చని సూచించారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు జగన్, మానయ్య, మార్కెట్ కమిటి సభ్యుడు వస్పుల శ్రీశైలం, మండల యూత్ కాంగ్రేస్ అధ్యక్షుడు వస్పుల శ్రీకాంత్, కృష్ణానాయక్, కసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, పులికంటి మైసయ్య, అలీమ్, కానుగుల దశరథం, విజయ్‌నాయక్, మెకానిక్‌బాబా, వాటర్‌బాబా తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యే శంకర్‌పై అంజయ్య ఆగ్రహం..!

**-నీ ఆస్తులు నా ఆస్తులు ఏంటో.. తేల్చుకుందాం రా..**
**-మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ సంచలన వ్యాఖ్యలు**



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

**షాద్ నగర్, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త:**
షాద్ నగర్ ఎమ్మెల్యేగా రెండు పర్యాయాలు పనిచేశాను.. నేను వ్యక్తిగత విమర్శలు ఎవరిపై చేయలేదు.. కేవలం రాజకీయాలు పార్టీలపరంగానే స్పందించా.. కానీ షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాత్రం నన్ను వ్యక్తిగతంగా విమర్శిస్తూ అనేక ఆరోపణలు చేస్తున్నారని ఇది ఎంత మాత్రం సమంజసం కాదని బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే వై అంజయ్య యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం పార్టీ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పాల్గొని మాట్లాడారు. ఎవరైనా తప్పులు చేసేవారు తన తప్పులు కప్పిపుచ్చుకుంటారని ఇతరులపై నిందలు వేస్తుంటారని మాట్లాడారు. పేదోలైన పెద్దోలైన ఎలా సంపాదించారో ప్రజలకు కూడా తెలియాల్సిన అవసరం ఉంటుందన్నారు. తను ఎన్నికల్లో నిలబడిన సందర్భంలో కూడా పార్టీల గురించి మాట్లాడే అనే తప్ప ఇతరుల గురించి విమర్శించలేదని పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాత్రం తనపై అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని పేర్కొన్నారు. వీర్లపల్లి శంకర్ సర్పంచ్ గా ఎన్నిక కాకముందు ఎన్ని ఆస్తులు ఉన్నాయి ఎమ్మెల్యే అయ్యాక ఇప్పుడు ఎన్ని అసలు సంపాదించారు ప్రజల ముందు తేల్చుకుందామని సవాల్ విసిరారు. నాకు బంగ్లా కార్లు ఎక్కడివి అని ప్రశ్నిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తన గురించి గ్రహించాలని తాను ఎమ్మెల్యే కాకముందే తనకు నడి గ్రామంలో బంగ్లా ఉందని కార్లు ఉన్నాయని చెప్పుకొచ్చారు. మీకు ఇల్లు బంగ్లాలు ఎక్కడివో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా తనకున్న కార్లు బంగ్లాల గురించి అదే విధంగా ఎస్బిఐ అకౌంట్ గురించి మొత్తం వివరాలు అందజేస్తానని సవాల్ విసిరారు. తనకు ఉన్న డిజైర్ అదేవిధంగా క్వాలిస్ వాహనాలతో పాటు సైకిళ్లు బైకుల గురించి కూడా ప్రస్తావించారు. తనకు ఇంత భూమి ఎక్కడిదని ప్రశ్నిస్తున్నారని తన తండ్రి 100 ఎకరాల ఆసామీ అని స్పష్టం చేశారు. వ్యవసాయమే నా వృత్తి అని తను ఎలాంటి పంచాయతీలు చేయలేదని తష్యాలు తెంపలేదని స్పష్టం చేశారు. తన జీవితంలో ఎవరి దగ్గర నుండి ఏ ఒక్క రూపాయి లంచంగా తీసుకోలేదని పేర్కొన్నారు. తన జీవితంలో మొట్టమొదట పటేల్ పట్వారిగా పని చేశానని ఆ తర్వాత ఎంపీపీగా జెడ్పిటిసి గా ఆ తర్వాత ఎమ్మెల్యేగా రెండు పర్యాయాలు పనిచేశానని తెలిపారు. తన పేరిట 13 ఎకరాల పైచిలుక భూమి ఉన్నట్టు పేర్కొన్నారు. తను ఎందరుకు ఉపాధి కల్పించాలని అవసరమైతే వారిని అడిగి తెలుసుకోవాలని సవాల్ విసిరారు. తన వద్ద పనిచేసిన వ్యక్తిగత సహాయకులు గన్మెన్లు ఎమ్మెల్యే శంకర్ వద్ద కూడా పనిచేస్తున్నారని వారిని అడిగితే ఎవరి చరిత్ర ఏమిటో తెలుస్తుందని తెలిపారు. సమావేశంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వంకాయల నారాయణరెడ్డి, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ ఈట గణేష్, పార్టీ అధ్యక్షులు నటరాజ్, శ్రీధర్ రెడ్డి, మెండే కృష్ణ, మురళీధర్ రెడ్డి, పద్మా రెడ్డి, లక్ష్మణ్ నాయక్, హఫీజ్, నాయకులు రాజరమేశ్వర్ రెడ్డి, గోవింద అశోక్, రెడ్డి నర్సింలు, ప్రేమ్ కుమార్, రాములు తదితరులు పాల్గొన్నారు.

## వీరశైవ లింగాయత్ ఆధ్వర్యంలో భజన కార్యక్రమం

**సదాశివపేట, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:**
శ్రీరామ్‌సేన విఘ్నేశ్వర మండపంలో వసంత్‌రావు సమాజం సలహాదారు ఆధ్వర్యంలో అన్నదానం, భజన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో శ్రీవీరశైవ సమాజం అధ్యక్షులు నందిగారి సంతోష్‌కుమార్, కోశాధికారి బుసరెడ్డిపల్లి రాజులు కళాకారులు బాగిలి అశోక్ బృందాన్ని సన్మానించడం జరిగింది. కార్యక్రమంలో సమాజం ఉపాధ్యక్షులు మధు, ప్రధానకార్యదర్శి నూరేందర్, బస్వరాజ్, సమాజం మహిళలు, కాలనీ వాసులు అధికసంఖ్యలో పాల్గొని విఘ్నేశ్వరుడిని దర్శించుకున్నారు.

## స్కావెంజర్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

**సదాశివపేట, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:**
సంగారెడ్డి జిల్లా సదాశివపేటలోని కస్తూర్బా బాలికల విద్యాలయంలో ఖాళీగా ఉన్న స్కావెంజర్ పోస్టుకు ఆసక్తిగల మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు స్పెషల్ ఆఫీసర్ లలిత తెలిపారు. ఆసక్తిగల మహిళా అభ్యర్థులు ఈనెల 6లోపు దరఖాస్తు చేసుకోవాలని ఆమె కోరారు. మరిన్ని వివరాలకై 9133696309 నెంబర్‌కు కాల్ చేయాలన్నారు.

## వినాయకుడిని దర్శించుకున్న చంద్రశేఖర్‌రెడ్డి



చంద్రశేఖర్‌రెడ్డిని సన్మానిస్తున్న వినాయకమండప బాధ్యులు

**మనూర్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని ఎల్గోయి గ్రామంలో వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని భక్తులచే నిత్యపూజలందకుంటున్న వినాయకుడిని గురువారం రాష్ట్రకాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల చంద్రశేఖర్‌రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గజాననుడిని దర్శించుకున్న చంద్రశేఖర్‌రెడ్డిని గణేష్ మండప కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించి తీర్థప్రసాదాలు అందచేశారు. కార్యక్రమంలో నాయకులు, మాజీ సర్పంచ్‌లు శివాజీపాటిల్, లక్ష్మారెడ్డి, రమేష్, అశోక్‌పాటిల్, అంజిరెడ్డి, ఈశ్వరప్ప, ఆకాష్, పవన్, రాజుయాదవ్, దావీద్, గపాల్‌రెడ్డి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిడిఓను కలిసిన కాంగ్రెస్ నేతలు



ఎంపిడిఓ చంద్రశేఖర్‌ను కలుసుకున్న కాంగ్రెస్ నాయకులు

**మనూర్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:**
మండల పరిషత్ అభివృద్ధి అధికారి చంద్రశేఖర్‌ను గురువారం కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలుసుకుని శాలవాలతో ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా ఎంపిడిఓ చంద్రశేఖర్ మాట్లాడుతూ మండలాభివృద్ధికి ప్రతి ఒక్కరు తమవంతు సహకారం అందిస్తూ ఉండాలని నాయకులకు సూచించారు. సమస్యలు ఉంటే తనదృష్టికి తీసుకురావాలని నాయకులకు వివరించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాఘవచారి జోషి, నాయకులు సుభాష్‌రావు పాటిల్, సంగమేశ్వర్ పాటిల్, సిహెచ్ సతీష్, విఠల్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం



జాతీయ ఉపాధ్యాయదినోత్సవం జరుపుకుంటున్న విద్యార్థులు

**మనూర్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని రాయిపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో గురువారం యూత్ ఫర్ హుమ్యానిటీ ఆధ్వర్యంలో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. ఈసందర్భంగా ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి పాఠశాలలో విద్యాబోధన చేస్తున్న ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు అందుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నీలమ్మ, ఉపాధ్యాయులు స్రవంతి, పండరి, రాజు, యూత్ ఫర్ హుమ్యానిటీ అధ్యక్షులు జాకీర్, యూత్ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వినాయకుడిని దర్శించుకున్న ఆదర్శ్‌రెడ్డి దంపతులు

**రామచంద్రాపురం, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:**
పటాన్‌చెరు నియోజకవర్గంలోని భారతీనగర్ డివిజన్ పరిధిలోని ఆయా కాలనీల్లో వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరింకుని కొలువుదీరిన గణనాథులను గురువారం పటాన్‌చెరు నియోజకవర్గ బిఆర్ఎస్ కో-ఆర్డినేటర్ వెన్నవరం ఆదర్శ్‌రెడ్డి, కార్పొరేటర్ వెన్నవరం సింధూ ఆదర్శ్‌రెడ్డిలు దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. డివిజన్ పరిధిలోని విద్యుత్‌నగర్, బిడిఎల్ కాలనీ, ఎల్ఐజిలో పలు పార్కులలో కొలువుదీరిన లంబోదరుడిని దర్శించుకున్నారు. వినాయక మండపాల వద్దకు చేరుకున్న ఆదర్శ్‌రెడ్డి దంపతులను గణేష్ మండపాల నిర్వాహకులు ఘనంగా సన్మానించి తీర్థప్రసాదాలు అందచేశారు.

## చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

**-ఎస్సై విద్యాచరణ్‌రెడ్డి**



బహుమతులు అందుకుంటున్న విద్యార్థులు

**నారాయణఖేడ్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:**
విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని నారాయణఖేడ్ ఎస్సై విద్యాచరణ్‌రెడ్డి అన్నారు. గురువారం నారాయణఖేడ్ ఉన్నతపాఠశాలలో నిర్వహించిన 69వ ఎస్జిఎఫ్ క్రీడోత్సవాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు బహుమతులు ప్రదానంచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు విద్యార్థులకు క్రమశిక్షణ, మానసిక దృఢత్వం పెంచుతాయని, విద్యార్థులను రోజూక పీరియడ్ ఆటలు ఆడాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మన్మథకిషోర్, చంద్రశేఖర్, పిడి సంగ్రామ్, ఎఎస్ఐ భూమయ్య, ఉపాధ్యాయులు, పిఈటిలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నిర్మాణపనులు త్వరితంగా పూర్తిచేయండి

**-ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ**



సుల్తాన్‌పూర్‌లో కెజిబివి భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రి దామోదర్ రాజనర్సింహ

**చౌటకూరు, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:**
మండలపరిధిలోని సుల్తాన్‌పూర్ గ్రామ శివారులో 6.20 కోట్ల రూపాయలతో నిర్మించనున్న కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం భవన నిర్మాణానికి, రూ. 2.56కోట్లతో నిర్మించనున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవన నిర్మాణాలకు గురువారం రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సి.దామోదర్ రాజనర్సింహ భూమి పూజా కార్యక్రమాలు నిర్వహించి భవన నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఈసందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ ఏడాదిలో భవనాలనిర్మాణాలు పూర్తయ్యేలా ప్రత్యేక చొరవ తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మండలకేంద్రమైన చౌటకూరులో మండలపరిషత్, రెవిన్యూ కార్యాలయం, సుల్తాన్‌పూర్‌ల పోలీసు ఠాణా భవనాల నిర్మాణాలకు వారంరోజుల్లో శ్రీకారం చుట్టనున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో కలెక్టర్ ప్రావీణ్య, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, ఆర్‌డిఓ పాండు, తహసీల్దార్ అనుదీప్, ఎంపిడిఓ శంకర్, ఆర్ఐ ప్రమోద్, పిహెచ్‌సి డాక్టర్ సాయికిరణ్, మార్కెట్‌కమిటీ చైర్మన్ జగన్మోహన్‌రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ మల్లారెడ్డి, పుల్‌కల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు దుర్గారెడ్డి, డిసిసిబి మాజీ డైరెక్టర్ రామచంద్రారెడ్డి, నాయకులు మహిపాల్‌రెడ్డి, ఈశ్వర్‌గౌడ్, సరాఫ్‌పల్లి రామచంద్రారెడ్డి, లక్ష్మారెడ్డి, గోవర్ధన్, శ్రీనివాస్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, రాజశేఖర్, సురేందర్‌గౌడ్, కెజిబివి ఎస్ఓ నాగరాణి తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు నెలలుగా జీతాలు లేవు కుటుంబ పోషణ సాగేదెలా?

**-బోరంచలో మిషన్ భగీరథ కార్మికుల నిరసన**



బోరంచలో మిషన్ భగీరథ కార్మికులు నిరసన వ్యక్తంచేస్తున్న దృశ్యం

**మనూర్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:**
నారాయణఖేడ్ నియోజకవర్గంలోని 184 గ్రామాలకు మిషన్ భగీరథ నీరు సరఫరా చేస్తూ, దప్పిక తీరుస్తున్న తాము జీతాలు అందక పస్తులుండాల్సిన దయనీయ దుస్థితి దాపురించిందని మిషన్ భగీరథ కార్మికులు ఆందోళన వ్యక్తంచేశారు. నాలుగు మాసాలుగా వేతనాలు అందక అవస్థలు పడుతున్న కార్మికులు గురువారం బోరంచ గ్రామంలోని మిషన్ భగీరథ ఎంటాక్ వెల్‌ను ఆఫ్ చేసి నిరసన వ్యక్తం చేశారు. మిషన్ భగీరథలో పనులు చేసుకుంటున్న లైన్‌మెన్, ఆపరేటర్, వాచ్‌మెన్ తదితరులకు ఏ ఒక్కరికీ గత నాలుగు మాసాలుగా వేతనాలు అందించడం లేదని, వేతనాలు అందకుంటే తమ కుటుంబాలను ఎలాపోషించుకోవాలని కార్మికులు ప్రశ్నిస్తున్నారు. నిత్యావసర సరుకులు ఉద్దెరగా అందించేందుకు కిరాణ వ్యాపారులు నై అంటుండటంతో కుటుంబ సభ్యులతో పస్తులుండక తప్పడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. పిల్లల చదువులకు ఫీజులుకట్టలేక విద్యను మధ్యలోనే ఆపుకోవాల్సిన దుస్థితి దాపురించేలా ఉందని విచారం వ్యక్తంచేశారు. సంబంధిత అధికారులు స్పందించి తమకు రావాల్సిన 4నెలల బకాయి వేతనాలు అందించి, ప్రతి మాసం వేతనాలు అందించాలని కార్మికులు డిమాండ్‌చేశారు.

## రహదారిపై ప్రమాద స్థలాల పరిశీలన

**-తహసీల్దార్, ఎస్సై**



రహదారిపై తరచు ప్రమాదంజరిగే స్థలాలను పరిశీలిస్తున్న అధికారులు

**గుమ్మడిదల, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:**
గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని రహదారి 765డి దుండిగల్ నుండి మెదక్‌వరకు ఉన్న రహదారిపై తరచు ప్రమాదాలుజరిగే ప్రదేశాన్ని గుమ్మడిదల మున్సిపాలిటీ మండల నాయకుల విజ్ఞప్తి మేరకు గురువారం మండల తహసీల్దార్ పరమేశం, ఎస్సై లక్ష్మీకాంత్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ దశరథం, జాతీయ రహదారుల విభాగం ఎఈ విజయ పాల్గొని పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తరచూజరిగే ప్రమాదాలను అరికట్టడానికి తీసుకోవాల్సిన జాగ్రతలను పై అధికారులకు వివరించి సూచికలను త్వరలో ఏర్పాటుచేసే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. రహదారిపై గ్రామాలలో వేగనియంత్రణ సూచికలు, రోడ్డుకు దగ్గర్లో ఉన్న పాఠశాలల, బాలబాలికల సూచికలను ముందస్తుగా వాహనదారులకు తెలిసే విధంగా హెచ్చరికల ఏర్పాటు, వేగం నియంత్రణ చేసేవిధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందని దుండిగల్ రింగ్‌రోడ్‌నుండి మెదక్‌వరకు కొన్ని మార్పులు చేసేవిధంగా చర్యలుచేపడతామని తెలిపారు. కార్యక్రమంలో మాజీసర్పంచ్ తులసీదాస్, మున్సిపల్‌సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మనూర్ విద్యార్థులకు స్వీట్ల పంపిణీ

**మనూర్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన మనూర్‌లోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి, జహీరాబాద్ ఎంపి సురేష్‌కుమార్‌శెట్కార్ తనయుడు రాకేష్‌శెట్కార్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని కాంగ్రెస్ నాయకులు స్వీట్లు,పండ్లు పంపిణీచేశారు. కార్యక్రమంలో బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షులు రాఘవచారిజోషి, మాజీ జడ్పిటిసిసభ్యులు నిరంజన్, నాయకులు సుభాష్‌రావుపాటిల్, శ్రీకాంత్‌రెడ్డి, సిహెచ్ సతీష్, మోహన్‌రెడ్డి, చంద్రకాంత్, అనిల్, మైపాల్‌రెడ్డి, సంగమేశ్వర్‌పాటిల్, సాగర్, సుధాకర్, రేవన్న, బసవరాజ్, విద్యాసాగర్, సంజయ్‌రామ్, రాజు, సుకుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలలో సిపిఐ



మాట్లాడుతున్న సిపిఐ నాయకులు ఆనంద్

**నారాయణఖేడ్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:**
స్థానిక సంస్థ ఎన్నికల్లో సిపిఐ పార్టీ పోటీలో ఉంటుందని సిపిఐ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పార్టీ నారాయణఖేడ్ డివిజన్ కార్యదర్శి యన్. ఆనంద్ అన్నారు. ఆయన మాట్లాడుతూ నిరంతరం కార్మిక కష్టజీవుల కోసం యువతపక్షాన ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ అణగారిన వర్గాల పక్షాన గళమెత్తేది కమ్యూనిస్టు పార్టీ ఎర్రజెండా సిపిఐ అన్నారు. ఇంతకాలం పోరాటాలు ధర్నాలు రాస్తారోకో అవి మాత్రం కాకుండా రేపు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయాలని జిల్లా పార్టీ నిర్ణయం మేరకు ఈసారి పోటీలో ఉండాలని నారాయణకేడ్ కార్యకర్తలు నాయకులు చర్చించడం జరిగింది. సమావేశంలో పార్టీ నాయకులు చిరంజీవి, పుప్పాల అశోక్, సిహెచ్.అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## వినాయక శోభయాత్రకు పటిష్ట బందోబస్తు

**-డిజెలకు దూరంగా ఉందాం-భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేసుకుందాం**

**-జిల్లా ఎస్‌పి పరితోష్‌పంకజ్**



నిమజ్జనానికి సాకి చెరువును పరిశీలిస్తున్న ఎస్‌పి పరితోష్‌పంకజ్

**సంగారెడ్డి టౌన్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:**
గణేష్ నవరాత్రులను పురస్కరించుకుని భక్తులతో నిత్యపూజందుకున్న గణనాథులను గంగమ్మతల్లి ఒడికి తరలించేందుకు నిర్వహించే శోభయాత్ర, చెరువుల్లో నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంతంగా ముగిసేలా పటిష్ట బందోబస్తు, సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్‌పి పరితోష్‌పంకజ్ పేర్కొన్నారు. వినాయకుడి నిమజ్జనోత్సవాలను పురస్కరించుకుని గురువారం పటాన్‌చెరులోని సాకి చెరువును, చెరువు వద్ద బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్‌పి పరితోష్‌పంకజ్ మాట్లాడుతూ ఇతర మతాలకు చెందిన పవిత్ర స్థలాలు, గుడులపై రంగులు (గులాలు) పడకుండా ఎత్తైన బారికేడ్లు ఏర్పాటుచేయాలని, చెరువులు, కుంటల వద్ద అవాంఛనీయ సంఘటనలు జరగకుండా క్రేన్‌లను, గజ ఈతగాళ్లను అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. ఉత్సవ కమిటీ సభ్యులు పెద్ద శబ్దాలతో కూడిన సౌండ్ సిస్టమ్స్, డిజెలను ఏర్పాటు చేయకుండా భక్తిశ్రద్ధలతో భజనలు చేస్తూ గణనాథుని గంగమ్మతల్లి ఒడికి ఊరేగింపులా తరలించాలని సూచించారు. కార్యక్రమంలో పటాన్‌చెరు డిఎస్‌పి ప్రభాకర్, ఇన్స్‌పెక్టర్‌లు వినాయకరెడ్డి, రాజు, ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ లాలునాయక్ తదితరులు ఉన్నారు.

## పిహెచ్‌సిలో రాకేష్‌శెట్కార్ జన్మదిన వేడుకలు

**నాగల్‌గిద్ద, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:**
మండలపరిధిలోని కరస్‌గుత్తి ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో గురువారం రాష్ట్ర యూత్‌కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి రాకేష్‌శెట్కార్ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన బర్త్‌డే కేక్‌ను మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు మాణిక్‌రావుపాటిల్ ఆధ్వర్యంలో నాయకులు కట్‌చేసి నోటిని తీపి చేసుకున్నారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్, కాంగ్రెస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు సచిన్‌పాటిల్, సంతోష్ బిరదర్, శ్రీకాంత్, సురేష్‌నాయక్, నారాయణజాదవ్, రూప్‌సింగ్, సంజీవ్‌పాటిల్, అబ్దుల్ రహీమ్, గణపతి, మహాలంగపాటిల్, విజయ్‌స్వామి, ఓంకార్‌స్వామి, అంబ్రేష్, సునీల్‌పాటిల్, రమేష్‌రావు, చంద్రశేఖర్, ప్రేమ్‌సింగ్, సోంనాథ్, విఠల్‌రెడ్డి, శరణప్ప, సతీష్‌పాటిల్, విజయ్‌కుమార్, సురేష్‌రాథోడ్, మనోహర్ పాటిల్, ఎస్కి పండరి, నర్సింలు పాల్గొన్నారు.

# హంసచెరువును ఉపయోగంలోకి తేవాలి



హంసచెరువును పరిశీలిస్తున్న సిపిఎం నాయకులు

**వట్‌పల్లి, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:**
వట్టిపల్లి మండలంలోని గౌతపూర్ గ్రామంలో హంస చెరువు తూముకు, అలుగునీరు పోవడానికి కాలువ నిర్మాణం చేపట్టడంలో అధికారులు తీవ్రనిరక్ష్యం వహించడం జరుగుతుందని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గసభ్యులు జి.సాయిలు అన్నారు. ఈసందర్భంగా గ్రామంలో పర్యటించి చెరువు అలుగువద్దకు పర్యటనచేసి మాట్లాడడం జరిగింది. చెరువు తూము ద్వారా వచ్చే నీరుకు సరైన రీతిలో కాలువ నిర్మాణం చేపట్టక పత్తి చేలలో నీరు పారి వేల ఎకరాల్లో పడి నష్టం జరిగిందని కాల్వ నిర్మాణం ఉంటే ఈ నష్టం జరిగేది కాదని అన్నారు ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యం వల్ల రైతు సంఘం నష్టపోవాల్సి వచ్చిందని నష్టపోయిన రైతన్న వెంటనే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. తద్వారా చెరువు నీరు నిరుపయోగకరంగా ఎక్కడికక్కడ పోతున్నాయని సరైన ప్రణాళిక వేసి కాల్వనిర్మాణం చేపడితే రైతులకు ఉపయోగకరంగా ఉంటుందని రైతులు వాపోయారు. తక్షణమే కాలువనిర్మాణానికి మరమ్మతులు చేపట్టి రైతన్న ఆదుకోవాలని అకాల వర్షాలతో పాటు అధికారం నిర్లక్ష్యంతో రైతుల పరిస్థితి గోరంగా ఉందని తక్షణమే ప్రణాళిక చేసి నిర్మాణం చేపట్టాలని లేకపోతే జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు ఈకార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం.నర్సింలు సిపిఎం అందోల్ డివిజన్ కార్యదర్శి డి.విద్యాసాగర్ నాయకులు, నరేందర్ గౌడ్, మహేష్ భీమయ్య, పవన్‌కుమార్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న సేవలు అభినందనీయం

**-కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నవీన్**

**శివ్వంపేట, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:**
నర్సాపూర్ కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి చేస్తున్న సేవాకార్యక్రమాలు అభినందనీయమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నవీన్ గుప్తా అన్నారు. గురువారం మండలంలోని చండి, రత్నాపూర్, మండల కేంద్రమైన శివ్వంపేటలో మాతృదేవోభవ కార్యక్రమం ఆవుల రాజిరెడ్డి నిర్వహించి గర్భిణిస్త్రీలకు పోషకాహారకిట్లను అందజేశారు. కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ వెంకట్రాంరెడ్డి, టిఎసిఎస్ వైస్‌చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, సీనియర్‌నాయకులు చింతల కర్ణాకర్‌రెడ్డి, మాజీ జెడ్పిటిసి లక్ష్మీకాంతం, మాజీసర్పంచ్ లావణ్య మాధవరెడ్డి, నాయకులు గడ్డమీద కృష్ణగౌడ్, కమలాపూర్‌సింగ్, వారాల గణేష్, ప్రభులింగంగౌడ్, యువ నాయకులు ఇసుగారి అరుణ్, బుర్ర మురళిగౌడ్, పెద్దపులి సతీష్, ఇస్సారపు రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణనాథులు నిమజ్జనోత్సవం



గణనాథుడిని నిమజ్జనానికి తరలిస్తున్న భక్తుల దృశ్యం

**చౌటకూరు, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:**
మండలంలోని ఆయా గ్రామాల్లో గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ప్రతిష్ఠించుకున్న విఘ్నేశ్వరులను గంగమ్మ ఒడికి తరలించారు. బొజ్జగణపయ్యను అందంగా అలంకరించిన వాహనాల్లో ఉంచి భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి చెరువులవద్దకు ఊరేగింపుగా తీసుకుపోయి నిమజ్జనంచేశారు. మండలకేంద్రమైన చౌటకూరులోని అన్నపూర్ణకాలనీ, హనుమాన్‌కాలనీల్లో కొలువుదీరిన వక్రతుండుడి మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ గుండన్నగారి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపిటిసిసభ్యులు మాణిక్‌రెడ్డి, నాయకులు దర్శన్‌రెడ్డి, చెన్నంరెడ్డి, విఠల్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, పరమేశ్వర్‌గౌడ్, నాగరాజు, గొల్ల మహేష్, శ్రీశైలం పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న కళా ఉత్సవ్ పోటీలు



కళా ప్రదర్శనలు చేస్తున్న విద్యార్థులు

**కొల్చారం, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:**
కొల్చారం మండల ప్రజాపరిషత్తు కార్యాలయంలో జరిగిన కళా ఉత్సవ్ ఆహుతులను ఆకట్టుకుంది. ఎంతోమంది చిన్నారులు చక్కని వేషధారణతో తమతమ కళలను ప్రదర్శించడం జరిగింది. వివిధ పాఠశాల నుండి వచ్చిన చిన్నారులు వారి ఉపాధ్యాయుల వద్ద శిక్షణపొంది చక్కటి కళను ప్రదర్శించారు. కార్యక్రమంలో మండలవిద్యాధికారి సత్యనారాయణరావు మాట్లాడుతూ మండలస్థాయిలో గెలుపొందినటువంటి వారు జిల్లాస్థాయిలో పోటీలు ఉంటాయి. అందులో పాల్గొని మంచి పేరు తేవాలని ఈ సందర్భంగా వారు మాట్లాడడం జరిగింది. జడ్జిలుగా సరిత, గీత, ప్రియాంక, ఉపాధ్యాయులు, ఎమ్మార్సీ సిబ్బంది పాల్గొన్నారు.

## స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడోత్సవాలు ముగింపు




గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న దృశ్యం

**గుమ్మడిదల, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:**
స్కూల్ గేమ్ ఫెడరేషన్ మండల స్థాయి క్రీడోత్సవాలు గురువారం నాటికి ముగిశాయి. విజేతలకు మండల విద్యాధికారి డి.రాంబాబు, శ్రీ వివేకానంద స్మార్ట్‌కిడ్స్ ప్రిన్సిపల్ చిమ్ముల లతాజైపాల్‌రెడ్డి, ఉపాధ్యాయుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. విద్యార్థిని అండర్ 17 విభాగం వాలీబాల్ ప్రథమ బహుమతి బొంతపల్లి జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల ద్వితీయ బహుమతి జడ్.పి.హెచ్.ఎస్ గుమ్మడిదల, కబాడీ ప్రగతి హైస్కూల్ దోమడుగు, ద్వితీయ జడ్పిహెచ్ఎస్ బొంతపల్లి, ఖోఖో జడ్పిహెచ్ఎస్ గుమ్మడిదల, ద్వితీయం సిఎంఆర్ బొంతపల్లి, విద్యార్థినుల అండర్ 14 విభాగం వాలీబాల్ జడ్పిహెచ్ఎస్ కానుకుంట, ద్వితీయం జడ్‌పిహెచ్ఎస్ గుమ్మడిదల, కబడ్డీ, ప్రగతి హైస్కూల్, దోమడుగు, ద్వితీయం వివేకానంద గ్లోబల్ హైస్కూల్ గుమ్మడిదల, ఖోఖో జడ్పిహెచ్ఎస్ గుమ్మడిదల, ద్వితీయం జడ్‌పిహెచ్ఎస్ అనంతారం, అండర్ 17 బాయ్స్ విభాగం విజేతలు వాలీబాల్ ప్రథమ బహుమతి అభ్యుదయ హైస్కూల్ గుమ్మడిదల, ద్వితీయం జడ్‌పిహెచ్ఎస్ బొంతపల్లి, ఖోఖో జడ్పిహెచ్ఎస్‌గుమ్మడిదల, ద్వితీయం జడ్పిహెచ్ఎస్ అనంతారం, కబడ్డీ గ్లోబల్ హైస్కూల్ గుమ్మడిదల, సిఎంఆర్ హై స్కూల్ బొంతపల్లి, అండర్ 14 బాయ్స్ విభాగం వాలీబాల్ ప్రథమ బహుమతి జడ్పిహెచ్ఎస్ బొంతపల్లి, ద్వితీయం అభ్యుదయ హైస్కూల్, గుమ్మడిదల, కబడ్డీ సిఎంఆర్ బొంతపల్లి, ద్వితీయం జడ్‌పిహెచ్ఎస్ బొంతపల్లి, ఖోఖో ప్రథమం జడ్‌పిహెచ్ఎస్ గుమ్మడిదల, ద్వితీయం జడ్పిహెచ్ఎస్ అనంతారం. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గోపాల్‌కుమార్, ఎ.ప్రసాద్, ఈశ్వర్, హరీష్ కుమార్, శివకుమార్, శ్రీనివాసరావు, జ్యోతి, విశ్వనాథం, విజయ్ కుమార్, రమేష్, జనార్ధన్‌రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

## సింగూరుకు ఇన్‌ఫ్లో 23.251 క్యూసెక్కులు

**-5గేట్లు మూసి 2 గేట్ల ద్వారా నీటి విడుదల**



సింగూరు ప్రాజెక్టు దృశ్యం

**పుల్‌కల్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:**
సింగూరు ప్రాజెక్టు నుంచి 7 గేట్లు తెరిచి నీటిని దిగువకు విడుదల చేసిన అధికారులు సింగూరు ప్రాజెక్టులోకి ఎగువ ప్రాంతం నుంచి వరద ప్రవాహం తగ్గడంతో 5 గేట్లు మూసేసి 9,10 క్రస్ట్ గేట్ల ద్వారా నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టులోని ఇన్‌ఫ్లో 23.251 క్యూసెక్కులుగా కొనసాగుతోంది. ప్రాజెక్టులో గురువారం సాయంత్రం వరకు 520.645 మీటర్లకు 17.034 టిఎంసి నీటి నిల్వలు ఉన్నాయి. ఆనకట్ట భద్రత కమిటీ నివేదిక దృష్ట్యా 16.500 టిఎంసిల మేరకు నీటి నిల్వలు ఉంచుతామని నీటిపారుదల శాఖ డిఈఈ నాగరాజు, ఎఈ మహిపాల్‌రెడ్డిలు తెలిపారు.

## రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలి

..మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్‌కు వినతిపత్రం



**శామీర్‌పేట, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** పోతారం–అనంతారం గ్రామాల మధ్య గల బిటి రోడ్డు పూర్తిగ అధ్వాన్నంగా మారిందని, ఈ రోడ్డు నిర్మాణంకు మంజూరు ఇవ్వాలని మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్‌ను గ్రామ నాయకులు కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. గురువారం మూడుచింతపల్లి మండలంలోని పోతారం గ్రామానికి చెందిన పలువురు నాయకులు జిల్లా బిజెపి అధ్యక్షులు బుద్ది శ్రీనివాస్, మూడుచింతలపల్లి మండల బిజెపి అధ్యక్షులు టి.నరేందర్‌గౌడ్‌ల ఆధ్వర్యంలో ఎంపి ఈటలను కలిసి రోడ్డు నిర్మాణంకు నిధులు మంజూరు చేయాలని వారు కోరారు. పోతారం–అనంతారం గ్రామాల మధ్య రోడ్డు పూర్తిగ అధ్వాన్నంగా మారి వాహనాల రాకపోకలకు ఇబ్బందికరంగ మారిందని వెంటనే ఈ రోడ్డు నిర్మాణంకు మంజూరు లభించేలా, నిధులు కేటాయించేలా తగు చర్యలు తీసుకోవాలని పలువురు నాయకులు కోరారు. ఈ రోడ్డు సమస్యలను పరిష్కరించాలని పలువురు నాయకులు ఎంపి ఈటల రాజేందర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ వంగ రవీందర్‌రెడ్డి, మండల బిజెపి జనరల్ సెక్రటరీ వంగ శ్రీకాంత్‌రెడ్డి, గ్రామ అధ్యక్షులు రత్నాల రవి, నాయకులు

## ఘనంగా తేజ్ పండుగ ఉత్సవాలు



**కీసర, సెప్టెంబరు4, ప్రభాతవార్త:** దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని అంకిరెడ్డిపల్లి గ్రామంలోని కేఆర్‌కె.డిఎడ్,వైఎస్ఆర్ డిఎడ్ కళాశాలల్లో గురువారం తేజ్ పండుగను విద్యార్థులు ఘనంగా నిర్వహించారు.కళాశాల ఆవరణలో విద్యార్థులు జరిపిన తేజ్ పండుగకు ముఖ్య అతిధిగా కళాశాలల చైర్మన్ రాధాకిషన్‌రెడ్డి మాట్లాడుతూ తమ కళాశాలలో విద్యార్థులు తేజ్ పండుగను జరుపుకోవడం చాలా సంతోషించదగ్గ విషయమన్నారు.షెడ్యూల్ తెగలకు చెందిన మహిళలకు తేజ్ పండుగ చాలా ప్రత్యేకమైనదన్నారు.తేజ్ 2025ను మూడు ప్రధాన హందూ పండుగలనుహరియాలీ,కజారీ,హర్తాలిక తేజ్ అని పిలుస్తారన్నారు .మహిళలు ఉపవాసం,భక్తి,వైవాహిక ఆనందం కోసం భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించడం,నృత్యాలు,ఆటలు ద్వారా తమ సంతోషాన్ని తెలియపరిచారన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్‌లు దీపిక,జ్యోతి,సాంబారెడ్డి,అనురాధ తదితరులు పాల్గొన్నారు.

## విఘ్నాలు తొలగాలి..విజయాలు అందాలి

**కీసర,సెప్టెంబరు4,ప్రభాతవార్త:**

విగ్నేశ్వరుడి దయవల్ల ప్రజలకు ఉన్న విఘ్నాలు తొలగిపోయి ఏ పని ప్రారంభించిన విజయాలు పొందేలా ఆ భగవంతుడి ఆశీర్వాదాలు ఉండాలని దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని ఆర్‌జికె కాలనీ డెవలప్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ ప్రధాన కార్యదర్శి ఈగ రాజు ముదిరాజు అన్నారు.గురువారం ఆర్‌జికె కాలనీలోని శివాజీ గణేష్ మండపం దగ్గర మొదటి లడ్డును 1 లక్ష 8 వేలకు వేలం పాటలో దక్కించుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మికత ద్వారా మానసిక ప్రశాంతత కలుగుతుందని ప్రతి ఒక్కరూ ఆధ్మాత్మికతను పెంపొందించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఈగ శ్వేత ముదిరాజు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణనాధుని నిమజ్జన వేడుకలు



**దౌల్తాబాద్ సెప్టెంబరు 4,ప్రభాతవార్త:**

దౌల్తాబాద్ మండలంలో మండల వ్యాప్తంగా ఆయాగ్రామాల్లో గురువారం రోజు వినాయక నిమర్జన వేడుకలు ఘనంగా జరిగాయి.ఆయా గ్రామాల్లోని మండపాల్లో వెలసిన గణనాధులు తొమ్మిది రోజులుగా పూజలందుకొని చివరిరోజు మహిళలు,యువకులు ఆట–పాటలతో ఆడుతూ గ్రామవీదుల గుండా బయలుదేరి గంగమ్మ ఒడికి చేర్చారు. ఆయాగ్రామాలకు చెందిన నాయకులు, మహిళలు,యువకులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## పారిశుధ్య పనులను ఎప్పటికప్పుడు చేపట్టాలి

**పెద్దేముల్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** పారిశుద్ధ పనులను ఎప్పటికప్పుడు చేపట్టాలని జిల్లా పంచాయతీ అధికారి జయసుధ అన్నారు. గురువారం పెద్దేముల్‌మండలంలోని చైతన్యనగర్. మంబాపూర్ గ్రామాలను ఆమే సందర్శించి గ్రామ పంచాయతీ రికార్డులను, ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణపు పనులను పరిశీలించారు.చైతన్యనగర్‌లో ఇంకుడు గుంతలను, నర్సరి, కంపోస్టు షేడ్, రొడ్డుకు ఇరువైపుల మొక్కలు నాటడాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా డిపిఓ జయసుధ మాట్లాడుతూ ఎప్పటికప్పుడు రికార్డులను తప్పనిసరి నమోదు చేయాలని అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటు వారి సమస్యల పరిష్కారానికి కృషిచేయాలని అన్నారు. గ్రామాలలో మురుగు నీరు నిల్వకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.తాగునీటి సమస్యలు రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలనిఅన్నారు. విధులలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యంపిడిఓ రతన్‌సింగ్, కోటపల్లి మార్కెట్ కమిటి వైస్ చైర్మెన్ ఎస్.నారాయన్‌రెడ్డి, చైతన్యనగర్, మంబాపూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శులు నాగరాణి, సంజీవ్‌కుమార్, టీఏ విజయకుమార్, ఎఫ్‌ఏలు వెంకటయ్య, ఆనందం, ఇందిరమ్మ కమిటి మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణనాథుల శోభాయాత్ర

**పెద్దేముల్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని పెద్దేముల్, మంబాపూర్ గ్రామాలలో గురువారం ఘనంగా గణనాథుల శోభాయాత్ర నిర్వహించారు.తొమ్మిది రోజుల పాటు పూజలందుకున్న గణనాథులు గంగమ్మ ఒడికి చేరుకున్నారు. గణనాథుల నిమజ్జనం సందర్భంగా పెద్దేముల్‌లో చిన్నారులు ప్రదర్శించినకోలాటం అందరిని అలరించింది. చిన్నారులందరు ఒకే రకం డ్రెస్ కోడ్‌తో ఆటపాటలతో కోలాటం వేయడంతో చూపరులను ఎంతో ఆకట్టుకున్నారు. గణపతిబొప్ప మోరియా ఆదాలడ్డు చోరియా అంటు యువకుల కేరింతల నడుమ నిమజ్జన శోభాయాత్ర కన్నుల పండువగా సాగింది. ఎలాంటి అవాంచనీయమైన సంఘటనలు జరుగకుండా ఎస్ఐ వేణుకుమార్ భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.నాయకులు, యువకులు, పెద్దలు పిల్లలు పాల్గొన్నారు.

# తోట గణనాధుని దర్శించుకున్న డిసిపి సునీతారెడ్డి

**యాచారం, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త :**

ప్రశాంతమైన వాతావరణంలో వినాయక ఉత్సవాలు నిర్వహించుకోవాలని శాంతిభద్రతలకు అందరు సహకరించాలని మహేశ్వరం డిసిపి సునీత రెడ్డి అన్నారు. గురువారం యాచారం మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ఉన్న వినాయక మండపాలను మహేశ్వరం డిసిపి సునీత రెడ్డి, ఇబ్రహీంపట్నం ఏసీపి కెపివి రాజు, సిఐ నందీశ్వర్ రెడ్డి, సందర్శించి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. నంది వనపర్తి లోని అమ్మోరు తోట కాలనీలో ఏర్పాటు చేసిన గణపతి మండపాన్ని సందర్శించిన డిసిపికి మహిళలు మంగళహారతులతో ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆమె భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ.. భారత సాంస్కృతి సాంప్రదాయాలకు వినాయక ఉత్సవాలు ప్రతీక అన్నారు.వినాయక ఉత్సవాల ద్వారా యువత లో ఐక్యత సమానత్వం ఆధ్యాత్మిక చింతన పెంపొంది సన్మార్గంలో నడిచే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. యాచారం మండలంలో సందర్శించిన మండపాలన్ని నియమా నిబంధనలు పాటిస్తూ ప్రశాంతం వాతావరణాల్లో ఏర్పాటు చేశారని కొనియాడారు.పోలీసుల సలహాలు సూచనలు పాటించి డీజేలు వాడకుండా, సాంప్రదాయ వాయిద్యాలతో మంచి వాతావరణాన్నిలో నిమజ్జనాలు చేయాలని కోరారు. జాగ్రత్తలు తప్పక పాటించాలని చిన్నపిల్లలను నిమజ్జనం ఉత్సవాల సమయంలో విద్యుత్తు సంబంధించిన అప్రమత్తత తప్పనిసరి అన్నారు.




వినాయకుని దర్శించుకున్న డిసిపి సునీత రెడ్డి, మహిళా భక్తులు

నిమజ్జన సమయంలో చెరువులకుంటలో విద్యార్థులు చిన్నారులు జాగ్రత్త ఉండాలని సూచన చేశారు.

# సొసైటీని సందర్శించిన రెండు రాష్ట్రాల ఐఏఎస్ అధికారులు



**శామీర్‌పేట, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:**

శామీర్‌పేట రైతు సేవా సహకార సంఘంను రెండు రాష్ట్రాలకు చెందిన ఐఏఎస్ అధికారులు,ఉన్నతాధికారులు సందర్శించారు. గురువారం శామీర్‌పేట రైతు సేవా సహకార సంఘంను తమిళనాడు రాష్ట్రంకు చెందిన కె.నంతకుమార్ ఐఏఎస్, ఆర్‌సిఎస్, ఉత్తరప్రదేశ్‌కు చెందిన యోగేశ్‌కుమార్ ఐఏఎస్,ఆర్‌సిఎస్, తెలంగాణకు చెందిన ఆర్‌సిఎస్ బుద్ధనాయుడు, నాబార్డు హైదరాబాద్ ఎజిఎం విశాల్‌కుమార్‌లు ఆ సంఘాన్ని సందర్శించి సంఘం పనితీరు గురించి డిసిఎంఎస్ వైస్‌చైర్మన్, ఈ సొసైటీ చైర్మన్ డా.ఆర్.మధుకర్‌రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. సంఘం నుంచి రైతులకు,సభ్యులకు అందిస్తున్న సేవలను, పంట రుణాలు, దీర్ఘకాలిక రుణాలు, డిపాజిట్లు, లాకర్లు, ఫార్మ్‌రైజ్ వన్ ప్రాజెక్టు గురించి ఎరువులు, యూరియా నిల్వలను,సంఘం లావాదేవీలు, సంఘం అభివృద్ధి గురించి వారు అడిగి తెలుసుకున్నారు. సంఘం అభివృద్ధిని చూసి వారు చైర్మన్ మధుకర్‌రెడ్డిని, జిల్లా సహకార అధికారి వెంకట్‌రెడ్డిని, పాలకవర్గం వైస్‌చైర్మన్, డైరక్టర్లను, సంఘం సెక్రటరీ సిఇఓ డి.రవీందర్‌ను, సిబ్బందిని వారు అభినందించారు. ఈ సంఘంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను తమ రాష్ట్రాల్లో ప్రవేశపెడతామని అన్నారు. వారితో పాటు వైస్‌చైర్మన్ ఎం.ఐలయ్యయాదవ్, డైరక్టర్లు వంగ భూమిరెడ్డి, కె.బిక్షపతి, సెక్రటరీ,సిఇఓ డి.రవీందర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ కళాశాల సిబ్బందికి భవనాల పరిశీలన

**కొడంగల్,సెప్టెంబర్ 4,ప్రభాతవార్త:**

ఎలాంటి ఉన్నత విద్యకు నోచుకోని కొడంగల్‌కు సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక చొరవతో ఎన్ఎంసీ నుంచి మెడికల్ కళాశాల అనుమతి లభించడంతో మెడికల్ కళాశాల ప్రారంభం అవుతుంది.ప్రస్తుత విద్యా సంవత్సరం 50 సీట్లతో తరగతులు తాండూర్‌లో ప్రారంభం అవుతాయని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి తెలిపారు.మెడికల్ కళాశాలలో సీట్ల కేటాయింపు ప్రారంభం కావడంతో వైద్య కళాశాలలోని వైద్యులు,ఇతరాత్ర సిబ్బంది కోసం కొన్ని భవనాలను గురువారం పరిశీలించారు.ఈ సందర్భంగా రామ్మోహన్‌రెడ్డితో పాటు మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ రాజు కలిసి మాట్లాడారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి,వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహల సహకారంతోకొడంగల్‌లో మెడికల్ మంజూరీ కావడం జరిగిందన్నారు. అనంతరం పట్టణంలోని నర్సింగ్ కళాశాలలోని విద్యార్థులతో వారు మాట్లాడారు.నూతన భవనం పూర్తి అయ్యే వరకు మాత్రమే మెడికల్ కళాశాల తరగతులు తాండూర్‌లో కొనసాగుతాయని అన్నారు.మెడికల్ కళాశాలకు సంభందించి వైద్యులు ఇతరాత్ర సిబ్బంది కొడంగల్‌లోనే ఉంటారని అన్నారు.మెడికల్ విద్యార్థులకు వసతులుఇతరాత్ర సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు.ప్రస్తుతం జాతీయ స్థాయిలో మెడికల్ కళాశాల సీట్ల



మెడికల్ కళాశాల సిబ్బందికి భవనాలను పరిశీలిస్తున్న పరిగి ఎమ్మెల్యే

ఎంపిక కొనసాగుతున్నాయని,రాష్ట్రస్థాయి ఎంపికలు త్వరలో ప్రారంభం అవుతాయని ఆయనవివరించారు.ఈ ప్రాంతానికి చెందిన విద్యార్థులు కొడంగల్ కళాశాలలో చదువుకునేందుకు సీట్లు ఎంపిక చేసుకోవచ్చని తెలిపారోకాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు నందారం ప్రశాంత్‌పాల్గొన్నారు.

## ప్రజల సౌకర్యాలే మా ధ్యేయం : ఎమ్మెల్యే శంకర్

**కొందుర్గు సెప్టెంబర్ 4 ప్రభాతవార్త** : ప్రయాణికుల సౌకర్యమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కే శంకరయ్య అన్నారు. గురువారము మండల పరిధిలోని టేకులపల్లి తంగళ్ళపల్లి, గంగన్నగూడెం వెళ్లే రహదారులలో గల వాగులపై హెచ్ఎండిఏ ద్వారా మంజూరైన 5.60 కోట్ల తో చేపట్టే హై లెవెల్ వంతెన నిర్మాణం పనులకు, అలాగే బైరంపల్లి, ఉత్తరాస్ పల్లి మధ్య నిర్మించే కల్వర్టుల నిర్మాణం పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను ఒక్కొకటి ప్రాధాన్యతను బట్టి అమలు చేస్తున్నామని ఆయన అన్నారు. తమ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని అన్నారు. ప్రజలందరూ ఈ ప్రభుత్వానికి అండగా ఉండి స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆశీర్వదించాలని ఆయన కోరారు. మార్కెట్ కమిటీ చైర్పర్సన్ సులోచన కృష్ణారెడ్డి, విండో చైర్మన్ దామోదర్ రెడ్డి పార్టీ నాయకులు సయ్యద్ సాదికు, పురుషోత్తం రెడ్డి, జితేందర్ రెడ్డి, మల్లేష్ గౌడ్, పత్తి రాములు. గోవర్ధన్ గౌడ్, అంజిరెడ్డి, వజ్రమ్మ, బోరిగా నరేందర్, నైనోనిపల్లి చెంద్రశేఖర్, లియకత్ అలీ, ఫైల్మన్ సాబ్‌లు పాలుగోన్నారు.

## ఉచిత నవోదయ శిక్షణ

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్4, ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల కోసం శ్రీ రామకృష్ణ సేవా సమితి,శ్రీనివాస రామానుజన్ స్టడీ సర్కిల్ సంయుక్త ఆధ్వర్యంలో జవహర్ నవోదయ ఉచిత శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 5వ తేదీ నుంచి శిక్షణ తరగతులు ప్రారంభించనున్నట్లు

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

**తలకొండపల్లి సెప్టెంబర్ 4 ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధిలోని చంద్రన్న గ్రామానికి వడ్డే వెంకటమ్మ అనే వృద్ధురాలు మృతి చెందింది. బుధవారం నాడు మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ నుంచి 3000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిటిసి, జడ్పిటిసి పోలింగ్ కేంద్రాల జాబితా తయారీకి సర్క్యులర్ జారీ

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్4, ప్రభాతవార్త :** 2025 సంవత్సరంలో జరగబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలలో పోలింగ్ కేంద్రాల జాబితా తయారీ, ప్రచురణకు సంబంధించి తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘంనుండి సర్క్యులర్ జారీ చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా పరిధిలో పోలింగ్ కేంద్రాల జాబితా ప్రక్రియ క్రింది షెడ్యూల్ ప్రకారం కొనసాగుతుందని పేర్కొన్నారు. డ్రాఫ్ట్ పోలింగ్ కేంద్రాల జాబితా ప్రచురణ ఈ నెల 6న, రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశం నిర్వహిస్తామని, ఈ నెల 8న మధ్యాహ్నం 3 గంటలకు, జిల్లా కలెక్టర్ కార్యాలయం, వికారాబాద్‌లో, మండల స్థాయిలో సూచనలు మరియు అభ్యంతరాల స్వీకరణ చేపడుతున్నట్టు తెలిపారు. 6 నుంచి 8వ తేదీ వరకు అభ్యంతరాల పరిశీలన మరియు పరిష్కారం, ఈ నెల 9న తుది పోలింగ్ కేంద్రాల జాబితా ప్రచురణ, 10న రాజకీయ పార్టీ ప్రతినిధులు, ప్రజలు, సంబంధిత అధికారులు ఈ ప్రక్రియలో చురుకుగా పాల్గొని సూచనలు

## ఉపాధ్యాయులకు ఉత్తమ అవార్డులు

**ధారూరు, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త:**

డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ధారూర్ మండలానికి చెందిన ముగ్గురు ఉపాధ్యాయులకు జిల్లా స్థాయి ఉన్నత అవార్డులు వచ్చాయి. మండల పరిధిలోని నాగసమందర్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు సరిత, మోమిన్ కలాన్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు శ్రీనివాస్, ధారూర్ జడ్.పి.హెచ్.ఎస్ బాలికల పాఠశాల ఉపాధ్యాయురాలు లక్ష్మి నరసమ్మ లకు జిల్లా స్థాయి ఉత్తమ అవార్డులు వచ్చాయి. ఈ సందర్భంగా వారికి పిఆర్టియుటీఎస్ ధారూర్ మండల శాఖ అధ్యక్షులు శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి మాణిక్యం గౌరవ అధ్యక్షులు తదితరులు అభినందించారు.

# ముగిసిన 69వ ఎస్‌జిఎఫ్ జోనల్ క్రీడాపోటీలు

**ఓవర్ ఆల్ ఛాంపియన్ షిప్‌గా తూంకుంట జడ్పీహెచ్ఎస్**

**శామీర్‌పేట, సెప్టెంబరు 4, ప్రభాతవార్త**

69వ ఎస్‌జిఓఫ్ శామీర్‌పేట జోనల్ స్థాయి క్రీడా పోటీల్లో తూంకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఛాంపియన్‌షిప్‌ను దక్కించుకుంది. జగ్గంగూడలోని జీనియస్ గ్రామర్ హైస్కూల్‌లో మూడు రోజుల పాటు జరిగిన ఈ క్రీడా పోటీలు ముగిశాయి. మూడుచింతలపల్లి మండలంలోని జగ్గంగూడలో ఎస్‌జిఎఫ్ జోనల్ లేవల్ క్రీడా పోటీలు శామీర్‌పేట, మూడుచింతలపల్లి మండలాలకు సంబంధించిన ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ క్రీడా పోటీల ముగింపు కార్యక్రమంలో శామీర్‌పేట పోలీస్ ఇన్స్‌పెక్టర్ శ్రీనాథ్, శామీర్‌పేట ఎంఇఓ కమలాకర్, ఎస్ఐ సోమిరెడ్డిలు,గెజిటెడ్ హెచ్ఎం ప్రభాకర్‌లు,జీనియస్ స్కూల్ కరస్పాండెంట్ జె.కృష్ణారెడ్డి,జోనల్ సెక్రటరీ గుర్రం సత్తిరెడ్డిలు పాల్గొని విజేతలకు బహుమతులను అందజేశారు. వాలీబాల్, ఖోఖో, కబడ్డీ పోటీలను నిర్వహించామని జోనల్ సెక్రటరీ గుర్రం సత్తిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా శామీర్‌పేట సిఐ శ్రీనాథ్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణిస్తే మంచి భవిషత్ ఉంటుందన్నారు. ఉద్యోగాలు పొందే అవకాశాలు కూడ ఎక్కువగా ఉంటాయన్నారు. లక్ష్యంతో విద్యార్థులు ముందుకు వెళ్లితే అనుకున్న దాన్ని సాధిస్తారని కష్టపడి చదవాలని క్రీడల్లోనూ



రాణించాలని ఆయన సూచించారు. ఈ పోటీలకు సహకరించిన జీనియస్ స్కూల్ యాజమాన్యంకు, అదే విధంగ సహకరించిన పిడిలు,పిఇటిలు గోపాల్, నాగలక్ష్మి, జ్యోతి, మదన్‌మోహన్‌రెడ్డి, ఉపాధ్యాయులకు జోనల్ సెక్రటరీ సత్తిరెడ్డి దన్యవాదాలు తెలియజేశారు. అండర్–14,అండర్–17 బాలబాలికలకు జరిగిన ఈ పోటీల్లో తూంకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వివిధ పోటీల్లో ఎక్కువ సంఖ్యలో గెలుపొంది ఓవర్ ఆల్ ఛాంపియన్ షిప్‌ను సాదించినట్లు ఆయన తెలిపారు. ఈ పోటీల్లో సుమారు 180టీమ్‌లు పాల్గొన్నట్లు, ఈ టీమ్స్‌లో విజేతలుగా నిలిచిన టీమ్‌లకు బహుమతులను అందజేశారు.

## విమర్శలు చేస్తే సహించేది లేదు

**కొడంగల్,సెప్టెంబర్ 4,ప్రభాతవార్త**

ఎంఐఎం పార్టీపై విమర్శలు చేస్తే సహించేది లేదని ఆపార్టీ కొడంగల్ నియోజకవర్గ అధ్యక్షులు ఎస్కే.గుల్షన్ అన్నారు.గురువారం పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ బుధవారం కొడంగల్‌లో షాదీఖనా భూమిపూజ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన ఓ నాయకుడు ఎంఐఎం పార్టీపై చౌకబారు మాటలతో విమర్శలు చేయడం సరైంది కాదన్నారు.ఎన్నో ఏళ్ళుగా శిథిలావస్థలో ఉన్న షాదీఖాన నిర్మాణం కోసం ఎంఐఎం పార్టీ అద్వర్యంలో ధర్నాలు,ఆందోళనలతో ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావడం జరిగిందని గుర్తు చేశారు.అయితే ఇటీవల నూతన షాదీఖానా నిర్మాణం కోసం ప్రభుత్వం రూ.2.50కోట్లు మంజూరీ చేసిందన్నారు.ఎంఐఎం పార్టీ పోరాటంతోనే షాదీఖానా నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరీ చేయడంతో జీర్ణించుకోలేక తమతోనే సాధ్యం అవుతుందని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు.ఎప్పుడైనా షాదీఖానా గురించి మాట్లాడారా అనేది ఆత్మవిమర్శ చేసుకోవాలన్నారు.కొడంగల్‌లో ముస్లింమైనార్టీలకు ఎంఐఎం పార్టీ అండగా ఉంటుందన్నారు.ఈ సమావేశంలో ఎంఐఎం పార్టీ నాయకులు ఎండీ.సర్తాజ్ హుస్సేన్,షేక్ రుమాన్, అజార్, ముస్తాఫా,ముర్తుజా,రమేష్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎఫ్‌సీనగర్‌లో మహిళ అదృశ్యం

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త:** కంపెనీలో పనికి వెళ్లిన మహిళ అదృశ్యమైన సంఘటన ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఘట్‌కేసర్ మున్సిపల్ ఎన్ఎఫ్‌సీనగర్‌లో ఉంటున్న కడమంచి యాదగిరి భార్య కనుమూరి మహాలక్ష్మి (43) ఈనెల 1వ తేదీ నుంచి కనిపించకుండా పోయింది. ఘట్‌కేసర్‌కు చెందిన కడమంచి యాదగిరితో ఏపీ రాజమండ్రి, నిడదవోలుకు చెందిన కనుమూరి మహాలక్ష్మితో మూడు నెలల క్రితం ఒక మ్యారేజ్ బ్యూరో ద్వారా రెండవ వివాహం చేసుకున్నది. గత 15 రోజుల క్రితం మేడిపల్లిలోని జుపిటర్ రోల్డ్‌గోల్డ్ కంపెనీలో పనిచేస్తుందని ఇంట్లో చెప్పి వెళ్తున్నది. ఈనెల 1వ తేదీన ఉదయం వెళ్లి సాయంత్రం 5 గంటలకు ఇంటికి వస్తానని భర్తతో ఫోన్‌లో మాట్లాడింది. కాగా రాత్రితి వరకు మహాలక్ష్మి ఇంటికి రాకపోవడంతో భర్త యాదగిర అంతటా వెతికినా ఆచూకి లభించలేదు. కంపెనీలో వాకబు చేయగా ఇక్కడ పనిచేయడం లేదని కార్మికులు, సిబ్బంది తెలిపారు. దీంతో యాదగిరి తన భార్య కనిపించడం లేదని ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా మహిళ అదృశ్యం కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నామని ఘట్‌కేసర్ ఎస్ఐ బి.ప్రభాకర్‌రెడ్డి తెలిపారు.

## వృద్ధుడి ప్రాణాలు కాపాడిన డాక్టర్లు

**అత్తాపూర్ సెప్టెంబరు4,ప్రభాతవార్త :**

తీవ్రమైన గుండెవ్యాధితో బాధపడుతూ, తన రోజువారీ పనులు కూడా చేసుకోలేక.కాళ్లు వాచి, ఊపిరి అందక ఇబ్బంది పడుతున్న 70 ఏళ్ల వృద్ధుడికి నగరంలోని గ్లెనీగల్స్ ఆస్పత్రిలో ప్రాణాలు కాపాడే చికిత్స చేశారు.గురువారం పలువురు డాక్టర్లు మాట్లాడుతూ.... బాధితుడు తీవ్రమైన మైట్రల్ రీగర్జిటేషన్ (ఎంఆర్) అనే ప్రాణాంతక గుండెవ్యాధి ఉందని దానివల్ల రక్తం శరీరంలోని ఇతర భాగాలకు వెళ్లడానికి బదులు తిరిగి గుండెలోకే వచ్చేస్తుందని ఆయనకు ఇటీవలే భారతీయ మెడ్‌టెక్ కంపెనీ మెరిల్ లైఫ్ సైన్సెస్ తయారుచేసిన మైక్లిప్ అనే పరికరంతో సీనియర్ కన్సల్టెంట్ కార్డియాలజిస్ట్ డాక్టర్ సాయి సుధాకర్ ట్రాన్స్ కాథెటర్ ఎడ్జ్ టు ఎడ్జ్ రిపేర్ (టీర్) అనే చికిత్స చేసినట్లు వివరించారు.

## మహిళల అభ్యున్నతికి కృషి చేస్తా

**కొడంగల్,సెప్టెంబర్ 4,ప్రభాతవార్త** .సంఘంలోని మహిళల అభున్నతికి తనవంతు కృషిచేస్తానని రాజ్‌పుత్ మహిళా సంఘం అధ్యక్షురాలు మోతి ఠాకూర్ అన్నారు.గురువారం మండల పరిధిలోని అప్పాయిపల్లి గ్రామంలో రాజ్‌పుత్ మహిళా సంఘం నూతన కమిటీని రాజ్‌పుత్ మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు అనిత ఠాకూర్ అధ్యక్షతన గ్రామ రాజ్‌పుత్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షురాలిగా మోతి ఠాకూర్,ప్రధాన కార్యదర్శిగా జానుఠాకూర్,గౌరవ అధ్యక్షురాలిగా గోరి ఠాకర్,కోషాధికారిగా రుక్మిణీఠాకూర్‌లు ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షురాలు మాట్లాడుతూ సంఘం అభున్నతికి కలిసికట్టుగా కృషి చేస్తామన్నారు.ఈకార్యక్రమంలో గ్రామమహిళలు శ్యామగోకుల్‌సింగ్ ఠాకూర్,జిల్లా ప్రధాన కార్యదర్శి సురేఖఠాకూర్,సుశీలమ్మ,గీత,తుల్జా తదితర మహిళలు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక డంపులు చేసిన వ్యక్తిపై కేసు నమోదు



**ధారూరు, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త:** అక్రమంగా ఇసుక డంపులు చేసిన వ్యక్తిపై ధారూర్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్సై సున్నం రాఘవేందర్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ధారూర్ మండల పరిధిలోని కుమ్మరి పల్లి గ్రామానికి చెందిన మూడవత్ రవికుమార్ గ్రామ వైకుంఠధామం సమీపంలో అ నుమతి లేకుండా అక్రమంగా ఇసుక డంపు నిల్వ చేశాడు. ఈ విషయంపై గ్రామస్తులు రెవె న్యూ అధికారులకు సమాచారం అందించారు. గురువారం ఆర్ఐ స్వప్న ఫిర్యాదు మేరకు అక్రమంగా నిల్వ చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సున్నం రాఘవేందర్ తెలిపారు. సుమారు 30 నుంచి 40 ట్రాక్టర్ల ఇసుక ఉందని అన్నారు.

## జిఎస్‌టి తగ్గించడం అభినందనీయం

**జిల్లేడు చౌదరిగూడెం, సెప్టెంబర్ 4, (ప్రభాతవార్త):** కేంద్ర ప్రభుత్వం జీఎస్‌టి తగ్గించడం ఎంతో అభినందనీయమని జాతీయ బీసీ సేన జిల్లేడు చౌదరిగుడా మండల మహిళా అధ్యక్షురాలు ప్యాట జయ శ్రీకాంత్ అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్‌కి సామాన్య ప్రజల అందరి తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈరోజు కేంద్ర ప్రభుత్వం సామాన్య మధ్యతరగతి ప్రజలను దృష్టిలో పెట్టుకొని వారికి నిత్యావసర వస్తువుల పైన ఆరోగ్య భీమాల పైన అన్ని రకాల మెడిసిన్స్ పైన విద్యార్థులకు ఉపయోగపడే సామాగ్రిపైన వ్యవసాయం చేసుకునే వారికి ట్రాక్టర్స్ తదితర సామాగ్రి, ఎలక్ట్రానిక్ వస్తువులు, టు వీలర్, త్రీ వీలర్ వాహనాల పైన ఇలా అనేక వాటిపైన 18 శాతం జిఎస్టి ఉన్న వాటిని ఐదు శాతం 28 శాతం జీఎస్టీ ఉన్న వాటిని 18 శాతం గానూ ఇక బీమాల విషయానికొస్తే 18 శాతం ఉన్న వాటిని జీరో శాతానికి తగ్గించి సామాన్య ప్రజల పైన మధ్యతరగతి ప్రజల పైన ఒత్తిడి భారాన్ని తగ్గించినందుకుగాను ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రపంచానికి వెలుగుల్లు నింపేది ఉపాధ్యాయులే..

**తలకొండపల్లి,సెప్టెంబర్ 4,ప్రభాతవార్త:** స్వతంత్ర భారత తొలి ఉపరాష్ట్రపతి రెండవ రాష్ట్రపతిగా బాధ్యతలు నిర్వహించి ఎంతోమంది విద్యార్థిని విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించిన గౌరవనీయులు ..కీర్తిశేషులు సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదిన పురస్కరించుకొని సెప్టెంబర్ 5న ఏర్పడ్డ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా నేడు తలకొండపల్లి మండల పరిధిలోని చుక్కాపూర్ గ్రామంలోని ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను పూలమాలలు శాలువాల తో ఘనంగా సత్కరించడం జరిగింది! ఈ సందర్భంగా ఎంఈఓ చంప్లనాయక్ మాట్లాడుతూ ఎలాంటి అవినీతికి తావు లేకుండా నిస్వార్థంతో విద్యాబుద్ధులు నేర్పి ఈ ప్రపంచానికి ఎంతోమంది మేధావులను అందిస్తున్న ఉపాధ్యాయులను గౌరవిస్తూ ఇట్టి వృత్తిలో తాను ఉన్నందుకు ఎంతగానో గర్వపడుతున్నానని తెలపడం జరిగింది! ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ఏమిరెడ్డి రంగారెడ్డి గారిని ప్రత్యేకంగా అభినందించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఎంఈఓ ఛాంప్ల నాయక్, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు రామనాథం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీను నాయక్, పాండు నాయక్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, ఏమి రెడ్డి రంగారెడ్డి, దాసరి యాదయ్య, జక్కుశ్రీనివాస్ రెడ్డి, కాడిగాచంద్రకుమార్, కిసాన్ సెల్ రాష్ట్ర నాయకులు మోహన్ రెడ్డి, ఇస్మాయిల్, దీ.రఘు, ఎండి తహర్, కనకయ్య, లాలయ్య, సిహెచ్ మల్లేష్, విష్ణు, కానిస్టేబుల్ జాషువా, దరువుల జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## కోట్‌పల్లి మండలంలో వినాయకుడికి ప్రత్యేక పూజలు



వినాయకుడికి ప్రత్యేక పూజలు పాల్గోన్న దీపగారి మల్‌రెడ్డి,

**కోట్‌పల్లి, సెప్టెంబరు 04, ప్రభాతవార్త;** కోట్‌పల్లి మండల కేంద్రంలోని హనుమాన్ మందిరంలో ఉన్న వినాయకుడికి గురువారం నాడు యువనాయకుడు దీపగారి మల్‌రెడ్డి అధ్వర్యంలో ఘనంగా పండితుల మంత్రోచ్చారణల మధ్య విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈపూజ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున్న పాల్గోన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ. ప్రతి సంవత్సరం వినాయక చవితి వేడుకలను భక్తి శ్రద్దలతో నిర్వహించడం అనవాయితీగా వస్తోందన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాని అయన తెలిపారు. భక్తుల ఆశీర్వాదంతో ప్రతి కార్యక్రమం విజయవంతంగా సాగుతుందన్నారు. ఈకార్యక్రమంలో కోట్‌పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంజయ్య, శ్రీకాంత్‌రెడ్డి, బాలక్రిష్ణరెడ్డి స్థానిక యువకులు గ్రామ పెద్దలు మహిళలు చిన్నారులు పిల్లలు పాల్గోన్నారు,

## వినాయకుని పూజల్లో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



బండోని గూడలో వినాయకుని పూజలో ఎమ్మెల్యే.

**నందిగామ సెప్టెంబర్ 4, ప్రభాతవార్త:**
సమైక్యత భావానికి ప్రతిరూపం, పేద ధనిక తారతమ్య భేదం లేకుండా అందరినీ ఏకతాటిపైకి తెచ్చిన వినాయకుడు నిజమైన నాయకుడని షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు.దేవతలలో అగ్ర పూజ చేసే ఆయనను కొలిచే భక్తు లు లక్షీ ్మ కటాక్షంతో వర్ధిల్లుతారని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. నంది గామ మండలం బండోనిగూడ గ్రామంలో కాంగ్రెస్ సీనియర్ నేత పసుల బుచ్చ య్య ఏర్పాటుచేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని దానాల్లోకెల్లా అన్న ప్రసాద వితరణ మహాకార్యమని, ఆ కార్యాన్ని నిర్వహించిన పసుల బుచ్చయ్యను అభినందించారు. ఈ వేడుకల్లో కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు జాలగూడెం రాజు, కూతురు పాండు, పి పాండు, కాంగ్రెస్ ప్రముఖులు, నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు. మహిళల బతుకమ్మ ఆట, పాటలు చూపర్లను ఎంతగానో ఆకట్టుకుంది.

## పిచ్చి మొక్కలు తొలగించిన పారిశుధ్య సిబ్బంది

### ప్రభాతవార్తకు స్పందన



పిచ్చి మొక్కలు తొలగించిన పారిశుధ్య సిబ్బంది

**నందిగామ సెప్టెంబర్ 4 ప్రభాతవార్త:**
నందిగామ మండలం మేక గూడ గ్రామంలో ఉన్న ఓపెన్ జిమ్ లోగురువారం గ్రామపంచాయతీ పారిశుద్ధ సిబ్బంది ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించారు. లక్షలు వెచ్చించారు.. ల్నక్ష మర్చారు.. అనే శీర్షికతో ప్రభాత వార్తలు ప్రచురించబడిన కథనానికి అధికారులు స్పందించారు. మేక గూడా పంచాయతీ కార్యదర్శి రామచంద్రి నాయక్ జనవాసాల మధ్య నిరుపయోగంగా ఉన్న ఓపెన్ జిమ్ తెరిచి పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రం చేయించారు.

## పాఠశాల నిర్మాణానికి రూ.51 వేలు విరాళం

**నందిగామ సెప్టెంబర్ 4 ప్రభాతవార్త**

నందిగామ మండల కేంద్రంలో నూతనంగా నిర్మించ తలపెట్టిన హై స్కూల్ బిల్డింగ్ నిర్మాణం కోసం వీర్లపల్లి కాంగ్రెస్ సీనియర్ నేత అన్వర్ రూ.51 వేలు విరాళంగా ప్రకటించారు. తాను చదువుకున్న పాఠశాల కోసం ఉడత భక్తిగా తన వంతు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కాంగ్రెస్ నేత అన్వర్ పాష ను అభినందించారు.

## విఘ్నేశ్వరుడు తోడుంటే విజయాలు మన వెంటే : కౌన్సిలర్



**కొత్తూరు సెప్టెంబరు4,ప్రభాతవార్త :**
వినాయక ఆశీస్సులతో ప్రజలకు శాంతి, సమృద్ధి కలగాలని కౌన్సిలర్ హేమ దేవేందర్ ప్రార్థన. కొత్తూరు మున్సిపల్ పట్టణంలోని సైన్స్ మోడరన్ స్కూల్ ఆవరణలో గణపతి నవరాత్రి ఉత్సవాల భాగంగా గురువారం గణనాథుని నిమజ్జన కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా హాజరైన కొత్తూరు మున్సిపల్ 6వ వార్డు కౌన్సిలర్ వీరమోని హేమ దేవేందర్ ముదిరాజ్ వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, స్కూల్ అధ్యాపకులు విద్యార్థుల తో కలిసి నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ హేమ దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ, వినాయక చవితి ఉత్సవాలు ప్రజల ఐక్యతకు ప్రతీక. విఘ్నేశ్వరుడు ఆశీస్సులు అందరిపై ఉండాలని, ప్రతి ఇంటా ఆనందం, శాంతి, సమృద్ధి నిండాలని కోరుకుంటున్నా మని అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ యజమాన్యం ప్రిన్సిపాల్ వి.అక్షిత, కరస్పాండెంట్ వి శివకుమార్, మాజీ వార్డు మెంబర్ వి యాదమ్మ, వి బాలరాజ్, సాయి అఖిల్, వి రఘు, మరియు స్కూల్ సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**ఆమనగల్లు,జూలై19, ప్రభాతవార్త:**



ఆర్థిక సహాయం అందజేస్తున్న మాజీ వైస్ఎంపిపి జక్కు అనంతరెడ్డి

మండల పరిధిలోని మంగళపల్లి గ్రామానికి చెందిన మృతుడు దరువుల శేఖర్ కుటుంబాన్ని గురువారం మండల మాజీ వైస్ఎంపిపి జక్కు అనంతరెడ్డి పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. దరువుల శేఖర్ గతవారంలో ఆమనగల్లు పట్టణంలోని రాజీవ్‌చౌరస్తాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో అక్కడికక్కడే కన్నుమూసాడు. విషయం తెలుసుకున్న జక్కు అనంతరెడ్డి మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. ఈమేరకు జక్కు ఆర్థిక సహా యాన్ని మృతుడి కుటుంబసభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి జంగయ్య, కృష్ణయ్యగౌడ్, తిప్పిరెడ్డి కొండల్‌రెడ్డి, గుమ్మల శేఖర్‌రెడ్డి, సోలేటి మాధవరెడ్డి, కాల్వకొలు గోపాల్, కొప్పు నర్సింహ్మా, కొప్పు గణేశ్, కొప్పు వినయ్, తానయ్య, మల్లయ్య ఉన్నారు.

# యూరియా కొరతపై బిఆర్ఎస్ ఆందోళన



తహశీల్దార్ కార్యాలయం వద్ద మాట్లాడుతున్న పత్యనాయక్

**ఆమనగల్లు,సెప్టెంబర్4, ప్రభాతవార్త:**
రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకోకపోవడంతోనే తెలంగాణలో రైతులకు యూరియా కష్టాలు మొదలయ్యాయని బిఆర్ఎస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు పత్య నాయక్ అన్నారు. వర్షాకాలం పంట సీజన్ మొదలై నెలలు గడుస్తున్న రైతులు యూరియా కొరకు ఇబ్బందులు ఎదుర్కొంటుండడం కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమని ఆయన ఘాటుగా విమర్శించారు. యూరియా కొరత నిరసిస్తూ గురువారం ఆమనగల్లు పట్టణంలో బిఆర్ఎస్ మున్సిపాలిటీ శాఖ ప్రత్యేక ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించింది. ఆందోళనలో భాగంగా హైదరాబాద్ శ్రీశైలం జాతీయ రహదారిపై బైక్ ర్యాలీ, స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. రైతులు, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసి బైఠాయించారు. అనంతరం పత్య నాయక్ మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం మూలంగానే రైతులు యూరియా కొరకు రోడెక్కుతున్నారని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన రైతుల పాలిట శాపంగా తయారైందన్నారు. బిఆర్ఎస్ పార్టీ పదేళ్ల పాలనలో రైతులు ఎటువంటి ఇబ్బంది పడకుండా తెలంగాణ బాపు కెసిఆర్ దూర దృష్టి తో పాలన సాగించారన్నారు. కాంగ్రెస్ సర్కార్ కు రైతుల పట్ల చిత్తశుద్ధి ఉంటే తెలంగాణలో ఎదురవుతున్న యూరియా కొరతను వెంటనే తీర్చాలని పత్య నాయక్ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో చుక్క నిరంజన్ గౌడ్, వసుప్పల సాయిలు, శ్రీను నాయక్, గుద్దేటి మహేష్, పంతు నాయక్, నాగిళ్ల జగన్, డేరంగుల గణేష్, చందు నాయక్, రాములు, గణేష్ నాయక్ పాల్గొన్నారు

## విఘ్నేశ్వరుడి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలి : ఎమ్మెల్సీ



**కొత్తూరు, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త:**
విఘ్నేశ్వరుడి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో నిండిన నూరేళ్లు ఆనందంగా గడపాలని ఎమ్మెల్సీ నాగరికుంట నవీన్ కుమార్ రెడ్డి ఆకాంక్షించారు. కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలో ఆల్ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో గురువారం అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ నాగరికుంట నవీన్ కుమార్ రెడ్డి, కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్లు మాదారం నరసింహ గౌడ్, సోమ్లా నాయక్ తదితరులు హాజరయ్యారు. గణపతి మండపంలో ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నదాన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రజల జీవితం సుఖసంతోషాలతో నిండిపోవాలని, ప్రతి ఇంటా ఆరోగ్యం, ఐశ్వర్యం నెలవాలని ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమంలో తుప్పర రమేష్, యువ నాయకుడు నవీన్ చారి,ఎర్రవెల్లి నాగరాజు చారి, అర్జునయ్య గౌడ్,షాద్ నగర్ నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడు కర్రోళ్ల సురేందర్, యువ నాయకుడు శివ చారి,అనిల్,యూత్ సభ్యులు రిపోర్టర్ మధుసూదన్ గౌడ్, కొండారెడ్డి సుమన్,డేవిడ్, నాట్కో విష్ణు,సురేష్,వంశి గౌడ్, పెండ్యాల అరుణ్,కొండారెడ్డి సాయి,శుభం,కొండారెడ్డి హర్ష, కటిక చరణ్,తృజన్,మున్నా, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తా

### : మాజీ మున్సిపల్ చైర్మన్ కొండల్ రెడ్డి



అన్నోజిగూడ జడ్పీ ప్రభుత్వ పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడుతూ సమస్యలను అడిగితెలుసుకుంటున్న మాజీ మున్సిపల్ చైర్మన్ బి. కొండల్ రెడ్డి.

**ఘట్‌కేసర్ రూరల్, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త:**
ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యల పరిష్కరానికి తన వంతు కృషి చేస్తానని పోచారం మున్సిపల్ మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపల్ అన్నోజిగూడ జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలను గురువారం మాజీ మున్సిపల్ చైర్మన్ సందర్శించి పాఠశాలలో నెలకొన్న సమస్యలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో ప్రహారిగోడ మరమ్మత్తులు, 8 సీసీ కెమెరాల ఏర్పాటు, మరుగుదొడ్లకు మరమ్మత్తు వంటి సమస్యలున్నట్లు చైర్మన్ గుర్తించారు. వీటినన్నింటిని త్వరితగతిన తన స్వంత డబ్బులు వెచ్చించి మర్మమత్తు పనులు చేయిస్తానని అన్నారు. పేద పిల్లలు చదివే ప్రభుత్వ పాఠశాలలో ఎలాంటి ఇబ్బందులున్నా పరిష్కరిస్తానని మాజీ మున్సిపల్ చైర్మన్ కొండల్ రెడ్డి అన్నారు. మాజీ చైర్మన్ వెంబ డి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రతాప్ రెడ్డి, ఉపాధ్యాయులు కవిత, రామదాసు,అనురాధ,భవానీ,అమరేశ్వరీ,రాజు,విజయ్ ఉన్నారు.

## ప్రతిభ కనబర్చిన విద్యార్థులను అభినందించిన మాజీ ఎమ్మెల్యే



ప్రతాప సింగారం జడ్పీ ప్రభుత్వ పాఠశాలకు చెందిన బాలికలు వాలీబాల్ జోనల్ స్థాయి పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారిని అభినందించిన మాజీ ఎమ్మెల్యే ఎం. సుధీర్ రెడ్డి.

**ఘట్‌కేసర్ రూరల్, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త:** వాలీబాల్ గేమ్స్‌లో ప్రతాప సింగారం ప్రభుత్వ జడ్పీ పాఠశాల అండర్ 14 బాలికల విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను మాజీ ఎమ్మెల్యే ఎం. సుధీర్‌రెడ్డి గురువారం అభినందనలు తెలిపారు. ఇటీవల ఘట్‌కేసర్ మండలం ఏదులాబాద్ జడ్పీ పాఠశాలలో జోనల్ స్థాయి టోర్నమెంటు మరియు సెలక్షన్స్ కొరకు ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎంపిక చేశారు. వాలీబాల్ అండర్ 14 బాలికల విభాగంలో ప్రతాప సింగారం జడ్పీ పాఠశాల బాలికలు ప్రథమ బహుమతి గెలుచుకున్నారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబర్చిన బాలకలు ఎం. హేమశ్రీ, బి. వర్షిత, సిహెచ్. చరణ్, ముస్కీఫ్ అమీన్‌లు జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక అయ్యినట్లు పాఠశాల ఉపాధ్యాయులు తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన బాలికలను మాజీ ఎమ్మెల్యే అభినందించారు. మాజీ ఎమ్మెల్యేను కలిసిన వారిలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవికుమార్ తదితరులున్నారు.

## విద్యార్థుల్లో కళాత్మక ప్రతిభను వెలికితీయాలి



జిల్లా స్థాయి కళాఉత్సవంలో పాల్గొన్న డిఈఓ విజయకుమారి

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్ మున్సిపల్ ఎదులాబాద్‌లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల లలితకలల పాఠశాలలో జిల్లా స్థాయి కళా ఉత్సవం ఘనంగా జరిగింది. 12 విభాగాల్లో 74 పాఠశాలల నుంచి 132 మంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా విద్యాధికారిణి ఐ.విజయకుమారీ ముఖ్యఅతిథిగా విచ్చేసి విద్యార్థులను ప్రదర్శనను తిలకించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను న్యాయనిర్ణేతలు మొదటి, ద్వితీయ స్థానంలో ఎంపిక చేశారు. వీరిని రాష్ట్ర స్థాయి పోటీలకు పంపిస్తామని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రీధర్, ప్రిన్సిపాల్ రాము, జిసిడిఓ హేమలత, పద్మజ, జ్యూరీ సభ్యులు చైతన్య, కిషన్, ధర్మపాల్, వాసవి చౌదరి, రమ్యవేణి, సంతోష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పోచారం సద్భావన టౌన్‌షిప్‌లో సింగిల్, డబుల్ బెడ్రూం ప్లాట్ల కేటాయింపుకు ఆహ్వానం

**ఘట్‌కేసర్ రూరల్, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త:**
పోచారం మున్సిపల్ పరిధిలోని సద్భావన టౌన్‌షిప్ రాజీవ్ స్వగృహలో సింగిల్ బెడ్రూం, డబుల్ బెడ్రూం ప్లాట్ల కేటాయింపు కొరకు వెను వెంటనే డీడీ రూపంలో నగదు చెల్లించాలని హౌసింగ్ ఏఈ అప్పలరాజు గురువారం నాడొక ప్రకటనలో తెలిపారు. 2025 ఆగస్టు 1,2 తేదీల తర్వాత డ్రా తీయగా మిగిలిపోయిన సింగిల్ బెడ్రూం ప్లాట్లు 164 ఉండగా వీటికి డీడీ రూపంలో లక్ష రూపాయలు, డబుల్ బెడ్రూం ప్లాట్లు 98 ఉండగా వీటికి రెండు లక్షల రూపాయలు డీడీ రూపంలో చెల్లించాలని కోరారు. డీడీని మేనేజింగ్ డైరెక్టర్ టీజీఆర్ఎస్ సీఎల్ పేరు మీద డిమాండ్ డ్రాఫ్ట్ తీయాల్సిన కోరారు. ఫస్ట్ వచ్చిన వారికి మొదటగా ప్లాటు కేటాయిస్తామని తెలిపారు. ఈ అవకాశం కొద్ది రోజుల మాత్రమే ఉంటుందని మధ్య బీద తరగతి ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఏఈ తెలిపారు.

## ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలి


**-షాబాద్ మాజీ జడ్పీటీసి పట్నం అవినాష్‌రెడ్డి**



గణనాథునికి పూజలు నిర్వహిస్తున్న మాజీ జడ్పీటిసి పట్నం అవినాష్ రెడ్డి

**షాబాద్, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని షాబాద్ మాజీ జడ్పీటిసి పట్నం అవినాష్ రెడ్డి అన్నారు. గురువారం షాబాద్ మండల పరిధిలోని ముద్దెంగూడ, గొల్లూరుగూడ, కొమరబండ, ఉబ్బగుంట తదితర గ్రామాల్లో గణనాథులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆధ్యాత్మిక చింతనతోనే మనిషికి మానసిక ప్రశాంతత లభిస్తుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. అనంతరం వినాయక మండపాల వద్ద నిర్వాహకులు అవినాష్ రెడ్డి ని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గూడూరు నర్సింగరావు, ఆయా గ్రామాల మాజీ సర్పంచులు కుర్వ జయమ్మ సుదర్శన్, పగుడాల నర్సింహారెడ్డి, ఏశాల చంద్రశేఖర్, దేవేందర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు పర్వేద నర్సింహులు, రాందేవ్ యాదవ్, పాపిరెడ్డి, శేఖర్ రెడ్డి, సుధాకర్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా మజ్దూర్ సంఘ్ జాతీయ కార్యదర్శిగా వేలూరి సంతోష్



బీజేఎంఎస్ జాతీయ అధ్యక్షుడు శాంత్ ప్రకాష్ జాటవ్‌తో వేలూరి సంతోష్

**మేడ్చల్, సెప్టెంబర్ 4. ప్రభాతవార్త :**
భారతీయ జనతా మజ్దూర్ సంఘ్ (బీజేఎంఎస్) జాతీయ కార్యదర్శిగా మేడ్చల్‌కు చెందిన వేలూరి సంతోష్ నియమితులయ్యారు. బీజేఎంఎస్ జాతీయ అధ్యక్షుడు శాంత్ ప్రకాష్ జాటవ్ ఆయనను నియమించారని ఈ సందర్భంగా సంతోష్ తెలిపారు. తనపై విశ్వాసంతో ఈ పదవిని కట్టబెట్టిన జాతీయ అధ్యక్షుడు శాంత్ ప్రకాష్ జాటవ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. సంతోష్ తన రాజకీయ ప్రస్థానాన్ని తెలియజేస్తూ 2021 ఆగస్టులో తాను తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, 2022 ఫిబ్రవరిలో రాష్ట్ర అధ్యక్షుడిగా నియమించారని ప్రస్తుతం జాతీయ కార్యదర్శి పదవికి నన్ను ఎంపిక చేయడం నా అదృష్టంగా భావిస్తున్నానని ఆయన తెలిపారు. సంఘటిత, అసంఘటిత రంగాల్లో పనిచేస్తున్న కార్మికులకు ఎక్కడైనా అన్యాయం జరిగితే తాను వారి పక్కన నిలబడి పోరాడతానని తెలిపాడు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలచే అమలు చేయబడుతున్న పథకాలు ప్రతి కార్మికునికి చేరేలా కృషి చేస్తానని అన్నాడు.

## సర్వ విఘ్నాలను తొలగించే గణనాయకుని సకల పూజలు



**కొత్తూరు, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త:**
కొత్తూరులో గణనాథుని ఆశీస్సులు కోరుకున్న మున్సిపల్ చైర్ పర్సన్ లావణ్య దేవేందర్ యాదవ్. కొత్తూరు పట్టణంలోని న్యూ భరత్ నగర్ కాలనీలో భరత్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించబడిన గణపతి మండపాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలందరికి శాంతి, సమృద్ధి, సకల శుభాలు కలగాలని విఘ్నేశ్వరుని ఆయన ప్రార్థించారు. ఇట్టి గణపతి పూజలో పాల్గొన్న దేవేందర్ యాదవ్ కు యూత్ అసోసియేషన్ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. భక్తి, ఐక్యతతో గణనాథుని నవరాత్రి ఉత్సవాలు ఉత్సాహంగా కొనసాగుతున్నాయి అని యూత్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భరత్ యూత్ అసోసియేషన్ సభ్యులు లక్ష్మణ్, కౌన్సిలర్ బ్యాగరి ప్రసన్నలత యాదయ్య, రాఘవేందర్, ఇప్పల్ల యాదయ్య, సుమన్, రూప్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## సేఫ్టీ"లేకుండానే ఫంక్షన్ హాల్ నిర్మాణం..!

### ప్రజల ప్రాణాలతో చెగటమేనా..!



**మంచాల సెప్టెంబర్ 4 ప్రభాతవార్త :**
మంచాల మండలంలోని సత్తి తండ గ్రామపంచాయతీ పరిధి లోయపల్లిలో నిర్మాణానికి సంబంధించిన భద్రతా నియమాలను ఉల్లంఘిస్తూ..భారీ షెడ్ ను నిర్మించారు. నిబంధనలకు నీళ్ల వదిలేస్తూ అధికారులు ఇష్టరాజ్యంగా అనుమతులు ఇస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సుమారు 500 మంది సామర్థం గల ఈ భారీ షెడ్ కు ప్రాథమికంగా అగ్నిమాపక శాఖ నుండి తాత్కాలిక అనుమతులు తెచ్చుకున్నా..ఆక్యుపెన్సీ ఎన్.ఓ.సి లేదని ఫైర్ సేఫ్టీ అధికారులు తెలిపారు.సెట్ బ్యాక్,పార్కింగ్ కొరకు ఉండాల్సినంత లేవని తెలిసినా అధికారులు తమకేమీ పట్టనట్టు వ్యవహరిస్తున్నారని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అక్రమ నిర్మాణాలపై అధికారుల అలసత్వం.. ప్రజాధనాన్ని లూటీ చేయడమే అవుతుందని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు మేల్కొని కఠిన చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

## ఉజ్వల భవిష్యత్తు వైపు విద్యార్థుల అడుగులు

### విద్యార్థుల కెరీర్ దిశ నిర్ధారణకు ఐఐటి మద్రాస్ మార్గదర్శనం



**కొత్తూరు, సెప్టెంబర్ 04, ప్రభాతవార్త:**
ప్రతిభకు తగిన మార్గం చూపిన కెరీర్ గైడెన్స్ విద్యార్థులకు అపూర్వ అనుభవం, విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణానికి మై ఛాయిస్ మై ఫ్యూచర్ కార్యక్రమం. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం పాలమాకుల మోడల్ ఆదర్శ పాఠశాల జూనియర్ కళాశాలలో మై ఛాయిస్ మై ఫ్యూచర్ కార్యక్రమాన్ని ఐఐటి మద్రాస్ తరఫున బాలరాజు కొండవీటి నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ముందుగా సైకోమెట్రిక్ టెస్ట్ నిర్వహించి వారి మేధో స్థాయి, ప్రతిభా సామర్థ్యాలను గుర్తించారు. అనంతరం వారికి తగిన కెరీర్ దిశలో మార్గదర్శనం చేస్తూ విలువైన సూచనలు అందించారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి ఆంగ్లోపన్యాసకులు డి. నరేందర్ ప్రత్యేక శ్రద్ధతో సహకరించగా, పాఠశాల ప్రిన్సిపల్ రజనీ కుమారి అధ్యాపక బృందంతో కలిసి విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ సందర్భంగా పాల్గొన్న విద్యార్థులు ఈ కార్యక్రమం తమ భవిష్యత్తు లక్ష్య నిర్ధారణకు ఎంతో ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డారు.

## ఘనంగా వినాయకుని నిమజ్జనం




నిమజ్జనానికి వెళుతున్న వాహనానికి జెండా ఊపుతున్న నాయకుడు మల్‌రెడ్డి

**నవాబుపేట సెప్టెంబర్ 04,ప్రభాతవార్త :** మండలంలోని ఆయా గ్రామాల్లో గురువారం వినాయకుని నిమజ్జన కార్యాక్రమాలను ఘనంగా నిర్వహించారు. తోమ్మిది రోజులు దేవదీప నైవేధ్యం అందుకున్న బోజ్జగణపయ్య విగ్రహాలను భక్తి శ్రద్ధలతో నిమజ్జనం చేశారు. కొందరు ప్రసిద్ధి పుణ్యక్షేత్రం శ్రీశైలం వద్ద నిమజ్జనం చేయడానికి కూడా వినాకుని విగ్రహాలను వాహనాలల్లో తరలించారు. కొందరు స్థానిక జలాశాయాల్లో నిమజ్జనం చేశారు. అదేవిధంగా పవిత్రమైన లడ్డులను వేలం వేశారు. ఎప్పటిలాగే వేలం పాటలో లడ్డులను కోనుగోలు చేసిన వారు భక్తి శ్రద్ధలతో లడ్డులను తలపై ఇంటికి మోసుకుని పోయారు. ఆమా మండపాల వద్ధ అన్న ప్రసాద వితరణ రాక్రమాలు నిర్వహించారు. నిమజ్జన కార్యక్రమానికి ఎస్ఐ పుండ్లిక్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు. ఏలాంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా నిమజ్జనం ప్రశాంతంగా ముగిసింది.

## గురువును సన్మానించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**నందిగామ సెప్టెంబర్ 4 ప్రభాతవార్త:**



నందిగామ హైస్కూల్లో విశ్రాంత ఉపాధ్యాయుని సన్మానిస్తున్న ఎమ్మెల్యే

నందిగామ మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థి దశలో విద్యాబుద్ధులు నేర్పించిన గురువు,విశ్రాంత ఉపాధ్యాయుడు,ప్రస్తుత షాద్నగర్ గ్రంథాలయ చైర్మన్ మదన్ మోహన్ రెడ్డిని గురువారం షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సన్మానించారు. నందిగామ హైస్కూల్ పునర్నిర్మాణ కోసం పాఠశాల అభివృద్ధి, మౌలిక వసతులు కల్పనపై పూర్వవిద్యార్థులతో కలిసిన నిర్వహించిన సమీక్ష సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మదన్ మోహన్ రెడ్డిని ఎమ్మెల్యే సన్మానించి ఆయన పాఠశాలకు అందించిన సేవలను కొనియాడారు. ఈ వేడుకల్లో మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్, హెడ్మాస్టర్ సుధాకర్, మాజీ ఎంపిటిసి కొమ్ము కృష్ణ, కుమార్ గౌడ్, షాద్నగర్ ఏఎంసి డైరెక్టర్ నర్సింలు, కావలి కృష్ణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంగా నరసింహులు, తదితరులు ఉన్నారు.